గవర్నమెంట్ ఉద్యోగాల పుట్టినిల్లు మానసపల్లి స్కూల్...


3లో


PCW
తెలుగు దినపత్రిక
PCW News Broadcasting PVT Ltd

కరెంటు ఉచ్చులతో వేట


3లో

Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 03 సంచిక - 81 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 08 రూ - 03/- గురువారం 19 మార్చి 2026




**పాఠకులకు శ్రేయోభిలాషులకు మరియు తెలుగు రాష్ట్రాల ప్రజలకు ఉగాది పండుగ శుభాకాంక్షలు**

పాఠకులకు శ్రేయోభిలాషులకు మరియు తెలుగు రాష్ట్రాల ప్రజలకు అధికారులు అనధికారులకు శ్రీ పరాభవనామ తెలుగు సంవత్సరాది ఉగాది పండుగ శుభాకాంక్షలు.. ఉగాది పర్వదినాని పురస్కరించుకొని నేడు మా కార్యాలయం సెలవు కనుక, శుక్రవారం మా పత్రిక వెలబడవు. తిరిగి శనివారం మీ ముందుకు వెలుపడతాయి.



# గవర్నర్ ప్రసంగం దార్శనికతకు అద్దం

● తెలంగాణ విజన్‌ను ఆవిష్కరించాం ● చేసింది..చేయబోయేది స్పష్టం చేశాం ● సూచనలు ఇచ్చే ప్రయత్నం చేయని విపక్షం ● గవర్నర్‌ను ఆహ్వానించేందుకు కూడా రాని కెసిఆర్ ● ఇంకా అహంకార ధోరణి వీడని కొందరు నేతలు ● కెసిఆర్ సభకు వచ్చి సూచనలు సలహాలు ఇవ్వాలి ● జీతాలు తీసుకుంటూ సభకు రాకుంటే ఎలా..? ● గవర్నర్ ప్రసంగంపై ధన్యవాద తీర్మానానికి సిఎం సమాధానం

**హైదరాబాద్,మార్చి 18 (పిసిడబ్ల్యూ న్యూస్) :** గవర్నర్ ప్రసంగం ద్వారా రాష్ట్ర భవిష్యత్తు ప్రణాళికలు వివరించామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ ఎలా ముందుకు పోవాలో..పోతున్నదో ఇందులో వివరించామని అన్నారు. తెలంగాణ విజన్‌ను ఆవిష్కరించిందన్నారు. గవర్నర్‌తో చర్చించిన తర్వాతే ప్రసంగాన్ని తయారు చేశామన్నారు. గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చలో సీఎం మాట్లాడారు. 'రాజులు పోయినా.. రాజ్యాలు పోయినా.. రాచరికపు పోకడలు పోలేదు. కొందరు ఇంకా తమను తాము రాజులుగా భావిస్తున్నారు. నియంత పోకడలతో ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారు. అధికారంలో ఉన్నప్పుడు అదే అహంకార ధోరణి.. లేనప్పుడూ అదే ధోరణి అని ప్రతిపక్షంపై సీఎం మండిపడ్డారు. ప్రజాస్వామ్యంలో ప్రజలే నాయకులని పేర్కొన్నారు.కొత్త గవర్నర్‌ను కలిసేందుకు ప్రతిపక్ష నేత వస్తారనుకున్నాం. ప్రధాన ప్రతిపక్షం కూడా గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలుపుతుందనుకున్నాం. గవర్నర్ ప్రసంగంపై సూచనలు, సలహాలు వస్తాయనుకున్నాం. ప్రధాన ప్రతిపక్షం నుంచి కనీస స్పందన రాలేదు. కేసీఆర్ సభకు రావాలని కోరుకుంటున్నాం. ఆయన సభలో పాల్గొని సూచనలు, సలహాలు ఇవ్వాలని అన్నారు. ఇదే సందర్భంలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై సీఎం రేవంత్ రెడ్డి ఫైర్ అయ్యారు. రాష్ట్రానికి కొత్త గవర్నర్ వచ్చిన కనీసం శుభాకాంక్షలు తెలిపేందుకైన ప్రధాన మిగతా2లో...

# ప్రజాసేవలో పదవీ విరమణ లేదు

రాజ్యసభ ఓ ఓపెన్ యూనివర్సిటీ
సీనియర్ సభ్యుల సేవలు ఇతరులకు ఆదర్శం
రిటైర్ అవుతున్న రాజ్యసభ సభ్యుల వీడ్కోలులో ప్రధాని మోడీ
మాతో ప్రేమాయణం..మోడీతో అనుబంధం
దేవేగౌడపై ఖర్గే ఛతురోక్తులు



**న్యూఢిల్లీ,మార్చి 18 (పిసిడబ్ల్యూ న్యూస్) :** రాజ్యసభలో పదవీ విరమణ చేస్తున్న సభ్యులను ఉద్దేశించి ప్రధానమంత్రి మోదీ మాట్లాడుతూ, పదవీకాలం ముగిసినంత మాత్రాన ప్రజాసేవ ముగిసినట్టు కాదన్నారు. రాజ్యసభ మేధావుల వేదిక అని, ఇక్కడ లభించే జ్ఞానానికి విలువ కట్టలేమని అన్నారు. హెచ్‌డీ దేవెగౌడ, మల్లికార్జున్ ఖర్గే, శరద్ పవార్ వంటి దిగ్గజ నేతల సహకారాన్ని మరువలేమని, సగానికి పైగా తమ జీవితాన్ని పార్లమెంటుకే అంకితం చేశారని ప్రశంసించారు. కొత్తగా ఎన్నికైన ఎంపీలు వారి నుంచి నేర్చుకోవాల్సినది ఎంతైనా ఉంటుందని సూచించారు.రాజకీయాల్లో ఫుల్‌స్టాప్ ఉండదని ప్రధాని మోదీ అన్నారు. మిగతా2లో...


## 22న నర్మెట ఆయిల్‌పామ్ ఫ్యాక్టరీ ప్రారంభం

మండలి చైర్మన్, స్పీకర్, కేటీఆర్, హరీశ్‌ను ఆహ్వానించిన మంత్రి తుమ్మల


2లో

# మూసీ ప్రక్షాళన పేరుతో లక్షన్నరకోట్ల దోపిడీ

● డిపిఆర్ లేదు..ప్రణాళిక లేకుండా ఎలా..? ● మూసీ ప్రక్షాళనపై స్పష్టత లేని ప్రభుత్వం ● పేదల ఇళ్లు కూల్చివేత దారుణం ● బఫర్ జోన్ నిర్ణయంలోనూ అస్పష్టత ● అసెంబ్లీలో మూసీ ప్రక్షాళనపై నిలదీసిన కెటిఆర్ ● ప్రభుత్వ తీరుకు నిరసనగా బిఆర్ఎస్ వాకౌట్



**హైదరాబాద్,మార్చి 18 (పిసిడబ్ల్యూ న్యూస్) :** మూసీ నది ప్రక్షాళనకు తమకు ఎలాంటి వ్యతిరేకత లేదని, అయితే ప్రభుత్వం మూసీ ప్రాజెక్ట్ పేరుతో లక్షన్నర కోట్ల రూపాయల దోపిడీకి పాల్పడుతున్నందున దాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ స్పష్టం చేశారు. ఈ అంశంపై ప్రభుత్వ వైఖరికి నిరసనగా బుధవారం అసెంబ్లీ నుంచి వాకౌట్ చేస్తున్నట్లు ఆయన ప్రకటించారు. ఈ మేరకు అసెంబ్లీ మిగతా2లో...



# ఢిల్లీ అగ్నిప్రమాదంలో 9మంది మృతి

**నాలుగు అంతస్థుల భవనం అగ్నికి ఆహుతి**

**న్యూఢిల్లీ,మార్చి 18 (పిసిడబ్ల్యూ న్యూస్) :** ఢిల్లీలోని పాలెంలో అగ్నిప్రమాదం జరిగిన ఘటనలో 9 మంది మృతిచెందారు. మరో ముగ్గురు గాయపడ్డారు. రామ్ చౌక్ మార్కెట్‌లో ఉన్న 4 అంతస్తుల భవనంలో ఉదయం 7 గంటలకు మిగతా2లో...

## ప్రముఖుల ఉగాది శుభాకాంక్షలు

తెలంగాణ ప్రజలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉగాది శుభాకాంక్షలు


2లో

# మొయినాబాద్ డ్రగ్స్ కేసులో సిట్ వేశాం


● నిబంధనల మేరకే స్టేషన్ బెయిల్ ● 2029లోనే తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు ● ఢిల్లీలో సిఎం రేవంత్ రెడ్డి



**న్యూఢిల్లీ,మార్చి 18 (పిసిడబ్ల్యూ న్యూస్) :** మొయినాబాద్ డ్రగ్స్ కేసుపై తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి స్పందించారు. దీనిలో తమ ప్రమేయం ఏమీ లేదని ఆయన చెప్పారు. దిల్లీ పర్యటనలో ఉన్న ఆయన మీడియాతో మాట్లాడారు. మొయినాబాద్ డ్రగ్స్ కేసులో నిబంధనల ప్రకారమే స్టేషన్ బెయిల్ ఇచ్చారు. దీనిలో మా ప్రమేయం ఏమీ లేదు. ఈ వ్యవహారంపై దర్యాప్తునకు సిట్ వేశాం అని చెప్పారు. 2029లోనే తెలంగాణలో ఎన్నికలు జరుగుతాయని సీఎం అన్నారు. 2028లో ఎన్నికలు రావని చెప్పారు. మహిళా రిజర్వేషన్లు ముందుగా మిగతా2లో...

# అనుకున్న సమయానికి పోలవరం పూర్తి

గత పాలకులు తీరుతో ప్రాజెక్టులో జాప్యం
నిర్వాసితులతో సిఎం చంద్రబాబు సమావేశం
నిర్వాసితులకు రూ.226 కోట్ల చెక్కు అందచేత



**అమరావతి,మార్చి 18 (పిసిడబ్ల్యూ న్యూస్) :** పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణాన్ని అనుకున సమయానికి పూర్తి చేస్తామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించారు. గత ప్రభుత్వం వల్ల ఆలస్యం జరిగిందని అన్నారు. సకాలంలో పూర్తి చేసి గోదావరి జలాలను అందుబాటులోకి తెస్తామని అన్నారు. ఈ సందర్భంగా ముంపు గ్రామాల నిర్వాసితులతో

మిగతా2లో...

# ప్రజాసేవలో పదవీ విరమణ లేదు

(మొదటి పేజీ తరువాయి)

ఆయన రాజ్యసభలో ప్రసంగించారు. 59 మంది సభ్యులు రిటైర్ అవుతున్న నేపథ్యంలో ఆయన మాట్లాడారు. తన సందేశంతో ఆ సభ్యులకు వీడ్కోలు పలికిన ప్రధాని మోదీ మాట్లాడుతూ పార్లమెంట్ ఓ ఓపెన్ యూనివర్సిటీ లాంటిదన్నారు. రిటైర్ అయి వెళ్లిపోతున్న ఎంపీలు.. దేశం కోసం తమ విధులను నిర్వర్తిస్తూ ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఫేర్‌వెల్ లాంటి సందర్భాల్లో పార్టీల మధ్య ఉన్న విబేధాలు సమసిపోతాయన్నారు. మనలో ఒకేరకమైన భావోద్వేగం వస్తుందని, మనతో ఇన్నాళ్లు పనిచేసిన తోటి సభ్యులు తమ జీవితంలో మరో మార్గాన్ని అన్వేషించబోతున్నారని గ్రహిస్తామని ప్రధాని పేర్కొన్నారు. అయితే మళ్లీ రాజ్యసభకు రాలేని వారిని ఉద్దేశిస్తూ.. రాజకీయాల్లో ఫుల్ స్టాప్ అంటూ ఉండదని, మీ కోసం భవిష్యత్తు ఎదురుచూస్తోందని, ఈ దేశ నిర్మాణం కోసం మీ అనుభవాలు చాలా అవసరం ఉంటుందని ప్రధాని తెలిపారు. డిప్యూటీ చైర్మెన్ హరివంశ్ గురించి కూడా ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఆయన చాలా మృదుస్వభావి అని అన్నారు. కానీ నిత్యం కార్యాచరణలో నిమగ్నమై ఉంటాడన్నారు. కేంద్ర మంత్రి రాందాస్ అత్వాలే గురించి మాట్లాడుతూ ఆయన నిజంగా ఎవర్‌గ్రీన్ అన్నారు. సభ బయట కూడా ఆయన వ్యంగాన్ని , హాస్యాన్ని ప్రదర్శించాలని ఆశించారు. పార్లమెంట్ ప్రక్రియలో ఉన్న ఉభయసభల విధానం గురించి ప్రధాని మోదీ ప్రస్తావిస్తూ.. ఓ చట్టానికి ఆమోదం దక్కాలంటే రెండో అభిప్రాయం అవసరమని, అలాంటి విధానం వల్ల ప్రజాస్వామ్యం మరింత బలపడుతుందని పేర్కొన్నారు. ఒక సభలో తీసుకున్న నిర్ణయం.. రెండో ఓపీనియన్ కోసం మరో సభకు వెళ్తుందని, అక్కడ జరిగిన చర్చతో నిర్ణయాత్మక విధానం కొత్త రూపు సంతరించుకుంటుదని ప్రధాని అన్నారు. రాజ్యసభలో పదవీకాలం ముగిసిన సభ్యుల వీడ్కోలు సభలో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే బుధవారం నాడు కాసేపు నవ్వులు పూయించారు. మాజీ ప్రధాని హెచ్‌డీ దేవెగౌడను ఉద్దేశించి మాట్లాడుతూ, గత 54 ఏళ్లుగా ఆయన తనకు తెలుసని, ఆయనతో కలిసి పనిచేశానని చెప్పారు. 'అయితే ఏమి జరిగిందో తెలియదు కానీ, ఆయన మాతో ప్రేమ సాగించి మోదీని పెళ్లి చేసుకున్నారు' అంటూ చమత్కరించారు. దీంతో సభలో ఉన్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో సహా సభ్యులంతా నవ్వులు చిందించారు. దేశానికి సేవ చేయాలనే తపన కలిగిన వారు రాజకీయాల్లో, ప్రజా జీవితంలో ఎన్నడూ అలసిపోరని ఖర్గే అన్నారు. దేవెగౌడ 1996 లోక్‌సభ ఎన్నికల తర్వాత సుమారు ఒక ఏడాది పాటు ప్రధానమంత్రిగా ఉన్నారు. దేవెగౌడ సారథ్యంలోని యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వానికి కాంగ్రెస్ మద్దతిచ్చింది. 2018 కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో హెచ్‌డీ దేవెగౌడ 'జేడీఎస్'తో కాంగ్రెస్ పొత్తు సాగించింది. ఆ కూటమి విజయం సాధించింది. దేవెగౌడ కుమారుడు హెచ్‌డీ కుమారస్వామి ముఖ్యమంత్రి అయ్యారు. అయితే 2019లో పలువురు కాంగ్రెస్, జేడీఎస్ ఎమ్మెల్యేలు తిరుగుబాటు చేయడంతో కుమారస్వామి ప్రభుత్వం కూలిపోయింది. ఆ తర్వాత బీజేపీతో జేడీఎస్ పొత్తు పెట్టుకుంది. కాగా, రాజ్యసభ సభ్యుల వీడ్కోలు సెషన్‌లో శరద్ పవార్, డీఎంకే నేత తిరుచ్చి శివతో తన అనుబంధాన్ని కూడా ఖర్గే గుర్తుచేసు కున్నారు. అయితే పవార్, తిరుచ్చి శివ తిరిగి రాజ్యసభకు రాబోతున్నారు. ఖర్గే తన ప్రసంగంలో కేంద్ర మంత్రి, ఆర్‌పీఐ(ఏ) చీఫ్ రామ్‌దాస్ అథవాలేపై కూడా ఛలోక్తులు విసిరారు. 'ఆయన ఎప్పుడూ తన కవితల్లో మోదీని పొగుడుతుంటారు. ఆయనకు మరే ఇతర కవితలు తెలియవేమో' అంటూ చమత్కరించారు.

# గవర్నర్ ప్రసంగం దార్శనికతకు అద్దం

(మొదటి పేజీ తరువాయి)

ప్రతిపక్ష నేత హోదాలో ఉన్న కేసీఆర్ సభ రాడా.. సభకు రావాల్సిన బాధ్యత లేదా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. నియంత పోకడలతో ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారని.. బీఆర్‌ఎస్‌ను ఓడించి ప్రజలే తప్పు చేసినట్లుగా కేసీఆర్ వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. అధికారం పోయినా ఇంకా అదే అహంకారంతో ఉన్నారని దుయ్యబట్టారు. కేసీఆర్ ఇప్పటికైనా సభకు రావాలని విజ్ఞప్తి చేస్తున్నానన్నారు. ఆయనకు ఉన్న అనుభవంతో ప్రభుత్వానికి సలహాలు, సూచనలు చేస్తే స్వీకరిస్తామని తెలిపారు. 4 కోట్ల ప్రజలను నిరాశ పర్చేలా ప్రతిపక్షాల తీరు ఉందని తమ ప్రభుత్వం భవిష్యత్ ప్రణాళికలతో ముందుకెళు_ందని స్పష్టం చేశారు. గవర్నర్ ప్రసంగం చారిత్రాత్మకం. గవర్నర్ ప్రసంగం తెలంగాణ అభివృద్ధికి విశిష్ట ప్రణాళిక. ప్రతిపక్షం కూడా గవర్నర్ ప్రసంగానికి హుందాగా ధన్యవాదాలు తెలుపుతుందని ఆశించాం. అభివృద్ధిలో కలిసి వస్తారని ఆశించాం.. కానీ అహంకారం ప్రదర్శించారు. 4 కోట్ల మంది ప్రజలను నిరాశ పర్చేలా ప్రతీపక్షాల తీరు ఉందన్నారు. ఆరోపణలు, ప్రత్యారోపణలతో సభను పక్క దారి పట్టించారు. ప్రతిపక్షంలో కూర్చొబెట్టిన వాళ్ల తీరు మారలేదు. సభ సంప్రదాయాలను విపక్ష నేత గౌరవించకపోవడం రాష్ట్రానికి మాయని మచ్చ. ప్రతిపక్ష నాయకుడు ఇప్పటిదాకా కోటీ 6 లక్షలకు పైగా జీతభత్యాలు పొందారు. కేసీఆర్ ఇప్పటికైనా సభకు రావాలని అన్నారు. ప్రపంచ దిగ్గజ ఐటీ కంపెనీలు హైదరాబాద్‌లో ఏర్పాటయ్యేందుకు మాజీ ప్రధాని పీవీ విధానాలే కారణం. పీవీ నరసింహారావు, నేదురుమల్లి జనార్ధన్‌రెడ్డి తొలిసారి హైటెక్ సిటీకి పునాది రాయి వేశారు. అనంతరం చంద్రబాబు, వాజ్‌పేయీ హైటెక్ సిటీని పూర్తి చేశారు. గవర్నర్ ప్రసంగం కేవలం ప్రభుత్వ కార్యక్రమాల జాబితా కాకుండా, భవిష్యత్తు తెలంగాణకు ఒక విజన్ డాక్యుమెంట్‌గా నిలిచిందని పేర్కొన్నారు. గవర్నర్ ప్రసంగం తెలంగాణ ప్రజల ఆశయాలను ప్రతిబింబించిందని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి పట్ల ప్రభుత్వ సంకల్పాన్ని చూపించిందని చెప్పుకొచ్చారు. భవిష్యత్ ఆర్థిక ప్రణాళికలకు బలమైన పునాది వేసిందని తెలిపారు.తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆలోచనలు, ఆకాంక్షలను ప్రతిబింబిస్తూ, రాష్ట్ర అభివృద్ధి పట్ల ఈ ప్రభుత్వానికి ఉన్న సంకల్పాన్ని, గొప్ప విజన్‌ను గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా ఆవిష్కరించారని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు.

# అనుకున్న సమయానికి పోలవరం పూర్తి

(మొదటి పేజీ తరువాయి)

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బుధవారం సమావేశం నిర్వహించారు. పునరావాస పరిహార ప్యాకేజీ మూడో విడతలో భాగంగా నిర్వాసితులకు రూ.226 కోట్ల చెక్కును సీఎం అందించారు. అనంతరం సీఎం మాట్లాడుతూ.. పోలవరం ప్రాజెక్ట్ రాష్ట్రానికి జీవనాడి అని, నదుల అనుసంధానం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ప్రయోజనాలు చేకూరుతాయని తెలిపారు. గత పాలకులు నిర్వాసితులను పట్టించుకోకుండా, వరదల్లో ప్రజలు మునిగిపోతున్నా నిర్లక్ష్యంగా వదిలేశారని సీఎం విమర్శించారు. ప్రాజెక్టు కోసం తమ ఇళ్లు, భూములను త్యాగం చేశారని సీఎం తెలిపారు. ఉగాది పండుగ సందర్భంగా రూ.226.6 కోట్లను నిర్వాసితుల ఖాతాల్లో జమ చేస్తున్నట్లు ప్రకటించారు. గతంలో సంక్రాంతి సందర్భంగా మొదటి విడతగా రూ.800 కోట్లు, దీపావళి సమయంలో రెండో విడతగా రూ.916 కోట్లు చెల్లించినట్లు గుర్తుచేశారు. 21 నెలల్లో 26,149 మంది నిర్వాసితులకు మొత్తం రూ.1,943.53 కోట్లు చెల్లించామని వివరించారు. మూడోసారి గోదావరి పుష్కరాల నిర్వహణకు ముందే ప్రాజెక్ట్‌ను పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామని హామీ ఇచ్చారు. ప్రాజెక్ట్ పూర్తికి మరో రూ.5 వేల కోట్లు అవసరమని, ఒక వంతెన కూడా నిర్మిస్తామని ముఖ్యమంత్రి తెలిపారు. నిర్వాసితుల త్యాగానికి ప్రతిఫలం పోలవరం ప్రాజెక్ట్ అని సీఎం పేర్కొన్నారు. నిర్వాసితులకు పారదర్శకంగా చెల్లింపులు జరుపుతున్నామని చెప్పారు. దళారులను నమ్మవద్దని సూచించారు. ప్రాజెక్ట్ ప్రారంభానికంటే ముందే నిర్వాసితులందరికీ న్యాయం చేస్తామని సీఎం హామీ ఇచ్చారు. పోలవరం నిర్వాసితుల పట్ల కూటమి ప్రభుత్వానికి కమిట్‌మెంట్ ఉందని.. నిర్వాసిత యువతకు స్కిల్ డెవలప్‌మెంట్ కూడా చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. ప్రాజెక్ట్ రెండు దశలుగా నిర్మాణం జరుగుతోందన్నారు సీఎం. తొలి దశలో 38,068 మంది నిర్వాసితులు ఉన్నారని తెలిపారు. ప్రతి నిర్వాసితుడికి ఇంటి నిర్మాణానికి రూ.3.5 లక్షలు ఇస్తున్నామని, ఇంటి జాగా కోసం రూ.2 లక్షలకు పెంచినట్లు వివరించారు. కేంద్ర ప్రాజెక్ట్ అయినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం నిబద్ధతతో పనులు చేపడుతోందని తెలిపారు. గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా డయాఫ్రం వాల్ దెబ్బతిన్నట్లు ముఖ్యమంత్రి తెలిపారు. గత పాలకుల నిర్లక్ష్యంతో రూ.440 కోట్ల వ్యయంతో కట్టిన డయాఫ్రం వాల్ కొట్టుకుపోయిందని.. ఇప్పుడు మళ్లీ రూ.వెయ్యి కోట్లతో నిర్మాణం చేపట్టామన్నారు. 6 -7 ఏళ్ల పాటు ప్రాజెక్ట్ ఆలస్యమై పోయిందని.. ప్రాజెక్టు ఏమైనా పర్వాలేదనే అహంకార ధోరణితో గత పాలకులు వ్యవహరించారని మండిపడ్డారు. వారం రోజుల్లో డయాఫ్రం వాల్ పూర్తవుతుందని, ప్రాజెక్ట్ పనులు ముమ్మరంగా జరుగుతున్నాయని పేర్కొన్నారు.

# మొయినాబాద్ డ్రగ్స్ కేసులో సిట్ వేశాం

(మొదటి పేజీ తరువాయి)

అమల్లోకి వస్తే మంచిదేనని అభిప్రాయపడ్డారు. అంతకుముందు పార్లమెంట్‌లో కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్‌గాంధీ, ప్రియాంకా గాంధీలను రేవంత్‌రెడ్డి కలిశారు. టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్‌తో కలిసి వెళ్లి వారితో సమావేశమయ్యారు. ఇటీవల రాజ్యసభకు ఎన్నికైన వేం నరేందర్‌రెడ్డిని రాహుల్, ప్రియాంకలకు రేవంత్ పరిచయం చేశారు. పార్లమెంట్‌లో వైసీపీ నేత, మాజీ మంత్రి రోజా సీఎం రేవంత్ రెడ్డి, ఎదురుపడ్డారు. వారిరువురు ఒకరినొకరు పలకరించుకున్నారు.

# అప్పులబాధతో కొడుకు.. గుండెపోటుతో తల్లి మృతి

- జగిత్యాల జిల్లాలో విషాద ఘటన

**జగిత్యాల,మార్చి 18 (పిసిడబ్ల్యూ న్యూస్) :** జగిత్యాల అర్బన్ మండలం మోతెలో విషాదం నెలకొంది. తల్లి, కొడుకు ఒకే రోజు మృతి చెందారు. గ్రామానికి చెందిన దొడ్ల సంపత్ (25) అనే యువకుడు అప్పుల బాధతో మంగళవారం సాయంత్రం ఆత్మహత్యకు యత్నించాడు. కరీంనగర్ ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తుండగా.. బుధవారం మృతి చెందాడు. పోస్టుమార్టమ్ నిమిత్తం మృతదేహాన్ని జగిత్యాల ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. కొడుకు మృతితో ఏడుస్తూ అతడి తల్లి మల్లవ్వ (60) గుండెపోటు వచ్చి కుప్పకూలింది. అదే ఆస్పత్రిలో చికిత్స అందించినప్పటికీ ఆమె మృతి చెందినట్లు వైద్యులు ప్రకటించారు.

# ఇరాన్‌కు వరుస ఎదురు దెబ్బలు

- ఇంటెలిజెన్స్ మంత్రి ఇస్మయిల్ ఖతీబ్ హతం
- ప్రకటించిన ఇజ్రాయిల్ రక్షణమంత్రి



**టెహ్రాన్,మార్చి 18 (పిసిడబ్ల్యూ న్యూస్) :** సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనే మరణం తర్వాత ఇరాన్‌కు దెబ్బమీద దెబ్బ తగులుతోంది. టెహ్రాన్‌పై రాత్రికి రాత్రి జరిపిన దాడుల్లో ఇరాన్ ఇంటెలిజెన్స్ మంత్రి ఇస్మయిల్ ఖతీబ్ మృతి చెందినట్టు ఇజ్రాయెల్ రక్షణ మంత్రి ఇజ్రాయిల్ కట్జ్ బుధవారంనాడు ప్రకటించారు. ఇరాన్ సీనియర్ అధికారులు ఎవరినైనా సరే ఎలాంటి అదనపు అనుమతులు అవసరం లేకుండా మట్టుబెట్టాలని మిలిటరీకి ఇజ్రాయెల్ ప్రధానమంత్రి బెంజిమన్ నెతన్యాహు స్వేచ్ఛనిచ్చినట్టు ఆయన తెలిపారు. అయితే ఇస్మయిల్ ఖతీబ్ మృతి వార్తలను ఇరాన్ ఇంకా ధ్రువీకరించలేదు. కాగా, ఇస్మయిల్ ఖతీబ్ మృతికి ఒక రోజు ముందే ఇరాన్ సుప్రీం నేషనల్ సెక్యూరిటీ చీఫ్ అలీ లారిజానీ సైతం ఇజ్రాయెల్ దాడుల్లో మరణించారు. ఆయనతో పాటు ఇరాన్ రెవెల్యూషనరీ గార్డ్స్ కోర్(ఐఆర్‌జీసీ) పారామిలిటరీ దళం 'బసిజ్ ఫోర్స్' కమాండర్ గోలం రెజా సోలేమానీ, పెద్ద సంఖ్యలో మిలిటరీ ఉన్నతాధికారులు తమ దాడుల్లో మృతిచెందినట్టు ఇజ్రాయెల్ ప్రకటించింది. ఇజ్రాయెల్ దాడులకు ప్రతిగా ఆదేశంలోని 100 టార్గెట్లను లక్ష్యంగా చేసుకున్నట్టు ఇరాన్ తెలిపింది. ఉద్రిక్తతలను తగ్గించే ప్రతిపాదనను ఇరాన్ కొత్త సుప్రీం లీడర్ మొజ్తాబా ఖమేనీ తోసిపుచ్చారు. శాంతికి ఇది సమయం కాదని, ఓటమిని అంగీకరించి నష్టపరిహారం ఇచ్చేంతవరకూ అమెరికా, ఇజ్రాయెల్‌తో శాంతి కుదరదని చెప్పారు.

# ఢిల్లీ అగ్నిప్రమాదంలో 9మంది మృతి

(మొదటి పేజీ తరువాయి)

అగ్నిప్రమాదం చోటుచేసుకున్నది. ఆ సమయంలో చాలా మంది నిద్రలో ఉన్నట్లు తెలుస్తోంది. ఆ భవనం బేస్మెంట్, గ్రౌండ్‌ఎ÷-లోర్‌లో బట్టల దుకాణంతో పాటు కాస్మెటిక్స్ షోరూం కూడా ఉన్నది. అయితే బిల్డింగ్‌లోని టాప్ రెండు ఫ్లోర్లలో ఆ ఇంటి యజమానులు ఉంటున్నారు. అగ్నిప్రమాదంలో మృతిచెందిన వారిని ప్రవేశ్, కమాల్, ఆశు, లాడో, హిమాన్షి, దీపికతో పాటు ముగ్గురు మైనర్ బాలికలు ఉన్నారు. అనిల్, సచిన్‌తో పాటు మరో రెండు ఏళ్ల అమ్మాయి గాయపడ్డారు. ప్రస్తుతం వారికి చికిత్స కొనసాగుతోంది. పాలంకు చెందిన పోలీసులు కేసును దర్యాప్తు చేస్తున్నారు. ఢిల్లీ అగ్నిమాపక సిబ్బందితో పాటు పోలీసులు రెస్క్యూ ఆపరేషన్ చేపట్టారు. బిల్డింగ్ ఓనర్‌ను రాజేంద్ర కశ్యప్‌గా గుర్తించారు. కుటుంబసభ్యులు బిల్డింగ్‌లోని రెండో, మూడో ఫ్లోర్లలో నివసిస్తున్నారు. 20 ÷ర్ టెండర్లు, 11 సీఏటీఎస్ అంబులెన్సులు, బీఎస్ఈఎస్ , ఎయిర్ ఫోర్స్ పోలీసు, ఎన్డీఆర్ఎఫ్ బృందాలు రెస్క్యూ ఆపరేషన్‌లో పాల్గొన్నాయి. ప్రమాదం జరిగిన ప్రాంతానికి ఫోరెన్సిక్ బృందం చేరుకున్నది. స్థానిక పోలీసులు ఘటనపై విచారణ చేస్తున్నారు.

# ప్రముఖుల ఉగాది శుభాకాంక్షలు

**హైదరాబాద్,మార్చి 18 (పిసిడబ్ల్యూ న్యూస్) :** తెలుగు ప్రజలను ప్రముఖులు ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. ఉభయ రాష్ట్రాల గవర్నర్లు, ముఖ్యమంత్రులు, విపక్ష నేతలు ఉగాది శుభాకాంక్షలు తెలియచేశారు. కొత్త సంవత్సరంలో అంతా శుభం జరగాలని ఆకాంక్షించారు. గవర్నర్లు అబ్దుల్ నజీర్, శుక్లా, సిఎంలు చంద్రబాబు, రేవంత్ రెడ్డి, విపక్ష నేతలు కెసిఆర్, జగన్‌లు శుభాకాంక్షలు తెలిపారు. ప్రధాని మోడీ కూడా తెలుగు ప్రజలకు ఉగాధి శుభాకాంక్షలు తెలియచేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలిపారు. నేటినుంచిశ్రీ పరాభవ నామ తెలుగు సంవత్సరం ప్రారంభం కానుంది. కొత్త సంవత్సరంలో రాష్ట్ర ప్రజలకు శుభం కలగాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు. కొత్త ఏడాదిలో కాలం కలిసి రావాలని, సమృద్ధిగా వానలు కురిసి, పాడి పంటలతో రైతుల కుటుంబాల్లో ఆనందం వెల్లివిరియాలని ముఖ్యమంత్రి అభిలషించారు. గత సంవత్సరం ఉగాది పండుగ రోజున రాష్ట్రంలో రేషన్ కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి ఉచితంగా సన్న బియ్యం పంపిణీ పథకాన్ని ప్రారంభించామని సీఎం గుర్తు చేశారు. ఈ ఏడాదిలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో మెరుగైన అభివృద్ధి సాధించి దేశానికే ఆదర్శంగా నిలుస్తుందన్నారు. మన సంస్కృతి సంప్రదాయాలు చాటిచెప్పేలా అందరూ ఉగాది పండుగను సంతోషంగా జరుపుకోవాలని సీఎం అన్నారు.

# మూసీ ప్రక్షాళన పేరుతో లక్షన్నరకోట్ల దోపిడీ

(మొదటి పేజీ తరువాయి)

నుంచి బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు వాకౌట్ చేశారు. అసెంబ్లీలో మూసీ ప్రక్షాళనపై బీఆర్‌ఎస్ సభ్యులు అడిగిన ప్రశ్నకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన దాటవేసే ధోరణిలో సమాధానం ఇవ్వడంపై కేటీఆర్ మండిపడ్డారు. ప్రభుత్వం దగ్గర పైసలు లేవు.. ప్రణాళికలు లేవని విమర్శించారు. మూసీ ప్రక్షాళనకు మేం వ్యతిరేకం కాదు.. లక్షన్నర కోట్ల దోపిడీకి మాత్రమే వ్యతిరేకమని స్పష్టం చేశారు. మూసీ ప్రక్షాళనపై అసెంబ్లీలో బుధవారం జరిగిన చర్చ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని కేటీఆర్ పలు ప్రశ్నలు సంధించారు. మూసీ ప్రాజెక్టు కోసం రుణం మంజూరైందని గతంతో మంత్రి చెప్పారని తెలిపారు. డీపీఆర్ కూడా సబ్‌మిట్ చేయలేదని అప్పుడు ఏడీబీ చెప్పిందని పేర్కొన్నారు. రుణం మంజూరు కాలేదని ఈ నెల 11వ తేదీన ఏడీబీ లేఖ ఇచ్చిందన్నారు. డీపీఆర్ తయారీకి 18 నెలలు పడుతుందని గతంతో ప్రభుత్వం చెప్పిందని గుర్తుచేశారు. 18 నెలలు పడుతుందన్న డీపీఆర్ రెండు నెలల్లో ఎలా వచ్చిందని ప్రశ్నించారు.మూసీ ప్రాజెక్టు మొదటి ఫేజ్ తర్వాత ఎన్ని ఫేజులు ఉంటాయని కేటీఆర్ అడిగారు. మూసీ ప్రాజెక్టుకు ఎన్ని ఫేజులు ఉన్నాయని ప్రశ్నించారు. రూ.16వేల కోట్లతో పూర్తయ్యే ప్రాజెక్టు లక్షన్నర కోట్లు ఎందుకు అని నిలదీశారు. మూసీ ప్రాజెక్టులో బఫర్ జోన్ ఎంత అని ప్రశ్నించారు. మూసీ పునరుజ్జీవం ప్రాజెక్టుతో వేలాది మంది నష్టపోతున్నారని తెలిపారు. మూసీ ప్రాజెక్టుతో రేవంత్ సర్కార్ గృహ మేధ యాగం చేస్తోందని మండిపడ్డారు. బ్లాక్ లిస్ట్ చేసిన కంపెనీలకు కాంట్రాక్టు ఎందుకిస్తున్నారని ప్రశ్నించారు. డీపీఆర్ లేకుండా హడావిడిగా ఇళ్లు ఎందుకు కూలుస్తున్నారని అడిగారు. కేటీఆర్ ప్రశ్నలకు సమాధానం చెప్పలేక నీళ్లు నమిలిన ప్రభుత్వం.. దాటవేసే ధోరణిలో వ్యవహరించింది. దీంతో బీఆర్‌ఎస్ సభ్యులు సభ నుంచి వాకౌట్ చేశారు. మూసీపై రేవంత్ సర్కార్ తీరుకు నిరసన తెలిపారు. ముఖ్యంగా డీపీఆర్ తయారీ, ఇళ్ల కూల్చివేతలు, భూసేకరణ, ప్రాజెక్ట్ వ్యయం పెంపు, అలాగే ప్రభుత్వం చేస్తున్న విభిన్న ప్రకటనలలో ఉన్న విరుద్ధతలను ఎత్తిచూపుతూ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.

# తెలంగాణ సిఎస్ పదవీకాలం పొడిగింపు

**హైదరాబాద్,మార్చి 18 (పిసిడబ్ల్యూ న్యూస్) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు పదవీ కాలం పొడిగింపుపై గత కొద్దిరోజులుగా సాగుతున్న ఉత్కంఠకు ఎట్టకేలకు తెరపడింది. ఆయన సర్వీసును మరో మూడు నెలల పాటు పొడిగిస్తూ కేంద్ర ప్రభుత్వ పర్సనల్ అండ్ ట్రైనింగ్ విభాగం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు కేంద్రం నుంచి రాష్ట్ర ప్రభుత్వానికి అధికారిక ఉత్తర్వులు అందాయి. తాజా పొడిగింపుతో రామకృష్ణారావు జూన్ నెలాఖరు వరకు తెలంగాణ సీఎస్‌గా బాధ్యతలు నిర్వహించనున్నారు. వాస్తవానికి రామకృష్ణారావు గతేడాది ఆగస్టు 31నే పదవీ విరమణ చేయాల్సి ఉంది. అయితే.. రాష్ట్రంలో పాలనాపరమైన అవసరాలు, కీలక ప్రాజెక్టుల అమలు దృష్ట్యా ఆయన సేవలు మరికొంత కాలం అవసరమని భావించిన ప్రభుత్వం, గతంలోనే ఏడు నెలల పొడిగింపు కోరింది. ఆ గడువు ఈ ఏడాది మార్చి 31తో ముగియనుంది. ఈ క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం మరోసారి కేంద్రానికి విన్నవించగా, సానుకూల స్పందన లభించింది.

# 22న నర్మెట ఆయిల్‌పామ్ ఫ్యాక్టరీ ప్రారంభం

**హైదరాబాద్, మార్చి 18 (పిసిడబ్ల్యూ న్యూస్) :** సిద్దిపేట జిల్లా నర్మెటలో నిర్మించిన ఆయిల్‌పామ్ ఫ్యాక్టరీని ఈ నెల 22న ప్రారంభించనున్నట్టు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ఈ ఫ్యాక్టరీని సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభిస్తారని చెప్పారు. బుధవారం సచివాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరుకావాలంటూ మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, శాసనసభ స్పీకర్ ప్రసాద్‌కుమార్, ప్రతిపక్ష సభ్యులు కేటీఆర్, హరీశ్‌రావుకు ఆహ్వానాలు అందించినట్టు వెల్లడించారు.మంత్రులు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ప్రజా ప్రతినిదులందరికీ ఆహ్వానాలు అందించినట్టు తెలిపారు. కార్యక్రమంలో భాగంగా ఈ నెల 19 నుంచి 22వ తేదీ వరకు రైతు ఉత్సవాలు నిర్వహించనున్నట్టు పేర్కొన్నా రు. ఆయిల్‌పామ్ ఫ్యాక్టరీ దగ్గర రూ.80 కోట్లతో నిర్మించే రిఫైనరీ యూనిట్‌కి శంకుస్థాపన చేయనున్నట్టు మంత్రి తెలిపారు.



# గవర్నమెంట్ ఉద్యోగాల పుట్టినిల్లు మానసపల్లి స్కూల్...

### భూమి ఆక్రమణపై ఎమ్మార్వో సీరియస్



**ఏటూరునాగారం:మార్చి 18 (పిసిడబ్ల్యూ న్యూస్) :** మేజర్ గ్రామపం చాయతీ పరిధిలోని మానసపల్లి ప్రాథమిక పాఠశాల భూమి ఆక్రమణ వ్యవహారం తీవ్రతరమైంది. ఈ విషయంపై ఫిర్యాదులు అందడంతో ఎమ్మార్వో స్వయంగా సంఘటన స్థలాన్ని సందర్శించి పరిశీలించారు. స్కూల్ భూమిని ఆక్రమించడంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసిన ఎమ్మార్వో, వెంటనే ఆక్రమణ తొలగించాలని హెచ్చరించారు. స్థలాన్ని పరిశీలించిన ఎమ్మార్వో అక్కడ ఉన్న ఉపాధ్యాయులను ప్రశ్నిస్తూ, "ఇక్కడ అక్రమ నిర్మాణాలు జరుగుతున్నప్పుడు ముందుగానే అధికారులకు ఎందుకు సమాచారం ఇవ్వలేదు?" అని నిలదీశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుడు సమ్మయ్య మాట్లాడుతూ, "గత సంవత్సరం నుంచే ఆక్రమణ జరుగుతోంది" అని తెలిపారు. అదే సమయంలో ఎంఈఓను కూడా ఎమ్మార్వో ప్రశ్నిస్తూ, "ఇలాంటి అంశాలు మీ దృష్టికి ఆలస్యంగా ఎందుకు వచ్చాయి?" అని అడిగారు. దీనికి ఎంఈఓ సమాధానంగా, ఇటీవలే ఫిర్యాదులు అందాయని, ఉపాధ్యాయుడు సమ్మయ్యతో పాటు బాలకృష్ణ అనే వ్యక్తి రాతపూర్వకంగా నివేదించారని తెలిపారు. ఆక్రమణ చేసిన వ్యక్తులను హెచ్చరిస్తూ ఎమ్మార్వో, "గ్రీన్ క్లాత్ కట్టి గుర్తులు పెట్టడం ద్వారా భూమిని స్వాధీనం చేసుకోవడం చట్టవిరుద్ధం. వెంటనే తొలగించాలి. లేని పక్షంలో కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటాం" అని స్పష్టం చేశారు. పిల్లల భవిష్యత్తు దృష్ట్యా స్కూల్ భూమిని కాపాడాలని గ్రామ పెద్దలకు సూచించారు. "ఇంత మంచి పాఠశాలకు ప్లే గ్రౌండ్ లేకపోవడం బాధాకరం. పిల్లల అభివృద్ధికి అవసరమైన వసతులు కల్పించాలి" అని ఎమ్మార్వో పేర్కొన్నారు. మానసపల్లి ప్రాథమిక పాఠశాల నుంచి చదివిన అనేక మంది విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదిగారని గ్రామస్తులు తెలిపారు. ఇటీవలే ఈ పాఠశాలలో చదివిన దన్నేపల్లి ప్రణయ్ కుమార్ మంచి ర్యాంకు సాధించగా, అతని తమ్ముడు ప్రకాష్ కూడా ఇదే పాఠశాలలో విద్యనభ్యసించారు. అలాగే ముఖేష్ పోస్టల్ శాఖలో ఉద్యోగం సాధించారు. ఇంకా పలువురు విద్యార్థులు డీఎస్పీలు, పంచాయతీ కార్యదర్శులు, పోస్టల్ మరియు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులుగా పనిచేస్తున్నారు. ఇలాంటి ప్రతిష్టాత్మక పాఠశాలకు భూమి ఆక్రమణ ముప్పు రావడం పట్ల స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. "మానసపల్లి అంటే గవర్నమెంట్ ఉద్యోగాల పుట్టినిల్లు అనే పేరును నిలబెట్టుకోవాలంటే ఈ పాఠశాలను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిదే" అని ఎమ్మార్వో స్పష్టం చేశారు.

---


# కరెంటు ఉచ్చులతో వేట











### గుట్టు రట్టు చేసిన ఫారెస్ట్ అధికారులు

**అడవి పంది మాంసం విక్రయదారులు ముగ్గురు అరెస్ట్ ఇద్దరు పరార్ ఆచూకీ కోసం గాలిస్తున్న అధికారులు**

**పెనుబల్లి, మార్చి 18 (పిసిడబ్ల్యూ న్యూస్) :** మండలంలో అక్రమ వేటపై ఫారెస్ట్ అధికారులు ఉక్కుపాదం మోపారు. తాళ్లపెంట అటవి ప్రాంతంలో గుట్టుగా సాగుతున్న అడవి పంది మాంసం విక్రయాన్ని హఠాత్తుగా రైడ్ చేసి బట్టబయలు చేశారు. ఈ ఘటనలో ముగ్గురు వేటగాళ్లను అరెస్ట్ చేసి, మరో ఇద్దరు పరారీలో ఉన్నట్లు అధికారులు తెలిపారు. వివరాల్లోకి వెళ్తే పెనుబల్లి మండలం తాళ్లపెంట గ్రామ శివారులోని పులిగుండాల ప్రాజెక్టు సమీప అటవీ ప్రాంతాల్లో కొందరు వేటగాళ్లు కరెంటు తీగలతో ఉచ్చులు అమర్చి వన్యప్రాణులను వేటాడుతున్నారు. ఇటీవల ఒక అడవి పంది సమీప వరి పొలంలోకి రావడంతో, పొలం చుట్టూ విద్యుత్ వైర్లు అమర్చి దానిని వేటాడి చంపారు. అనంతరం మాంసాన్ని గుట్టుగా విక్రయిస్తుండగా ఫారెస్ట్ అధికారులకు సమాచారం అందింది. అలర్ట్ అయిన ఫారెస్ట్ సిబ్బంది మంగళవారం దాడి నిర్వహించి ముగ్గురిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి సుమారు 60 కిలోల అడవి పంది మాంసం, రెండు బైకులు, రెండు మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. పరారీలో ఉన్న మరో ఇద్దరి కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. ఐదుగురిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని అరెస్ట్ చేసిన ముగ్గురిని రిమాండ్‌కు తరలించనున్నట్లు ఫారెస్ట్ రేంజ్ అధికారిని ఉమా వెల్లడించారు. ఈ సందర్భంగా ఫారెస్ట్ అధికారులు కఠిన హెచ్చరిక జారీ చేశారు. వన్యప్రాణులను వేటాడటం, మాంసం విక్రయం చేయడం చట్ట విరుద్ధమని, ఇలాంటి చర్యలకు పాల్పడితే కఠిన శిక్షలు తప్పవని స్పష్టం చేశారు. అటవీ సంపదను కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని, అనుమానాస్పద కార్యకలాపాలు గమనించిన వెంటనే అధికారులకు సమాచారం ఇవ్వాలని ప్రజలను కోరారు. అటవీ రక్షణలో ఎలాంటి రాజీ ఉండదని, అక్రమ వేటగాళ్లపై ఇదే తీరులో కఠిన చర్యలు కొనసాగుతాయని అధికారులు స్పష్టం చేశారు.

---

# 14 ఏళ్లుగా అద్దె భవనంలో అంగన్వాడీ... ప్రమాదంలో చిన్నారుల భవిష్యత్తు

### వర్షాల్లో నీటిమయం మానసపల్లి అంగన్వాడీ-2 దుస్థితిపై ఆందోళన



**ఏటూరు నాగారం:మార్చి 18 (పిసిడబ్ల్యూ న్యూస్) :** మండలంలోని మానసపల్లి గ్రామం 12వ వార్డులో నడుస్తున్న అంగన్వాడీ-2 కేంద్రం గత 14 సంవత్సరాలుగా అద్దె భవనంలోనే కొనసాగుతుండటం తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. చిన్నపిల్లల భద్రత, ఆరోగ్యం, విద్యపై ప్రభావం పడుతున్నా సంబంధిత అధికారులు ఇప్పటివరకు శాశ్వత పరిష్కారం చూపకపోవడం పట్ల గ్రామస్తులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం నడుస్తున్న అద్దె భవనం పాతదిగా, బలహీనంగా ఉండడంతో ఎప్పుడైనా ప్రమాదం సంభవించే పరిస్థితి నెలకొంది. గోడలు చిట్లిపోవడం, పైకప్పు దెబ్బతినడం, విద్యుత్ వైర్లు బయటికి కనిపించడం వంటి సమస్యలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. అంగన్వాడీ టీచర్ చూపాక భవాని మాట్లాడుతూ, "సరైన సౌకర్యాలు లేక చిన్న పిల్లలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా వర్షాకాలంలో భవనం చుట్టూ నీళ్లు నిలిచిపోవడంతో పిల్లల ఆరోగ్యానికి ముప్పు ఏర్పడుతోంది" అని తెలిపారు. అలాగే, "ఈ పరిస్థితుల్లో ఎప్పుడైనా ప్రమాదం సంభవించే అవకాశం ఉంది" అని ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామస్తులు కూడా ఇదే అభిప్రాయం వ్యక్తం చేస్తూ, "చిన్నపిల్లల కోసం ఏర్పాటు చేసిన అంగన్వాడీ కేంద్రం ఇంత ప్రమాదకర పరిస్థితుల్లో నడవడం చాలా బాధాకరం" అన్నారు. తక్షణమే కొత్త భవనం నిర్మించకపోతే ప్రమాదాలు తప్పవని హెచ్చరిస్తున్నారు. ఇప్పటికే అంగన్వాడీ-1 కేంద్రం ఉన్నప్పటికీ, అంగన్వాడీ-2కు శాశ్వత భవనం లేకపోవడం వల్ల రెండు కేంద్రాల నిర్వహణలో కూడా ఇబ్బందులు ఎదురవుతున్నాయి. సరైన స్థలం, మౌలిక వసతులు లేకపోవడం వల్ల పిల్లల అభివృద్ధిపై ప్రతికూల ప్రభావం పడుతోందని స్థానికులు చెబుతున్నారు. ప్రభుత్వం లేదా దాతలు ముందుకు వచ్చి, మానసపల్లి గ్రామంలో ప్రభుత్వ భూమిని గుర్తించి, సర్వే నిర్వహించి అంగన్వాడీ-2 కేంద్రానికి శాశ్వత భవనం నిర్మించాలని అంగన్వాడీ సిబ్బంది, గ్రామస్తులు వినమ్రంగా విజ్ఞప్తి చేస్తున్నారు. పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని అధికారులు తక్షణ చర్యలు తీసుకుని, సురక్షితమైన, సౌకర్యవంతమైన భవనం నిర్మించాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

---

# ఫైర్ స్టేషన్ కోసం కల్లూరు ప్రజల ఎదురుచూపులు ప్రమాదాలపై ఆందోళన





**కల్లూరు, మార్చి 18 (పిసిడబ్ల్యూ న్యూస్) :**సత్తుపల్లి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో నూతనంగా ఏర్పడిన కల్లూరు మున్సిపాలిటీలో ఫైర్ స్టేషన్ ఏర్పాటు చేయాలనే డిమాండ్ రోజురోజుకు పెరుగుతోంది. రెవెన్యూ డివిజన్ కేంద్రంగా అభివృద్ధి చెందుతున్న కల్లూరులో ఇప్పటికే సబ్ కలెక్టర్, ఏసీపీ కార్యాలయాలు పనిచేస్తున్నప్పటికీ, అగ్నిమాపక కేంద్రం లేకపోవడం ప్రజలను ఆందోళనకు గురిచేస్తోంది. ప్రస్తుతం కల్లూరులో ఎక్కడైనా అగ్ని ప్రమాదం జరిగినప్పుడు సత్తుపల్లి లేదా వైరా ప్రాంతాల నుంచి ఫైర్ ఇంజిన్లు రావాల్సి వస్తోంది. ఈ కారణంగా ప్రమాద స్థలానికి సకాలంలో సిబ్బంది చేరుకోలేకపోతున్నారు. ఆలస్యంతో ఆస్తి నష్టం మరింత పెరగడంతో పాటు ప్రాణ నష్టం సంభవించే ప్రమాదం ఉందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రత్యేకంగా ఎండాకాలం ప్రారంభమైన నేపథ్యంలో అగ్ని ప్రమాదాల ముప్పు ఎక్కువగా ఉంటుందని ప్రజలు చెబుతున్నారు. పొలాలు, గిడ్డంగులు, నివాస ప్రాంతాల్లో చిన్న మంటలు పెద్ద ప్రమాదాలుగా మారే అవకాశం ఉన్నందున, వెంటనే ఫైర్ స్టేషన్ అవసరం ఉందని స్పష్టం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో కల్లూరు ప్రజలు, స్థానిక ప్రజా ప్రతినిధులు ప్రభుత్వాన్ని వెంటనే స్పందించాలని కోరుతున్నారు. మున్సిపాలిటీ పరిధిలోనే ఫైర్ స్టేషన్ ఏర్పాటు చేసి, తగిన సిబ్బంది, అగ్నిమాపక వాహనాలు అందుబాటులో ఉంచాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ఫైర్ స్టేషన్ ఏర్పాటు చేయడం ద్వారా అత్యవసర పరిస్థితుల్లో వేగంగా స్పందించే అవకాశం కలుగుతుందని, ప్రజల ప్రాణాలు, ఆస్తులను రక్షించవచ్చని అభిప్రాయపడుతున్నారు. కల్లూరు వంటి అభివృద్ధి చెందుతున్న పట్టణంలో ఈ ప్రాథమిక సదుపాయం లేకపోవడం బాధాకరమని పేర్కొంటున్నారు. ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకుని కల్లూరులో ఫైర్ స్టేషన్ ఏర్పాటు చేయాలని ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

---


# గడ్డం సత్యం, వాటికే నాగేశ్వరావును పరామర్శించిన బీజేపీ జిల్లా అధ్యక్షుడు సిరికొండ బలరాం



**ఏటూరునాగారం,మార్చి 18 (పిసిడబ్ల్యూ న్యూస్):** మండల కేంద్రం ఏటూరునాగారంలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి కర్నె సంపత్ ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా బీజేపీ జిల్లా అధ్యక్షుడు సిరికొండ బలరాం హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ, ఏటూరునాగారం మండలంలో పార్టీ బలోపేతానికి నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కాలయాపన చేస్తోందని ఆరోపిస్తూ, బీజేపీ ఆధ్వర్యంలో ప్రజల పక్షాన పోరాటం చేయాలని అన్నారు. సమావేశం అనంతరం బీజేపీ నాయకులు గడ్డం సత్యం, వాటికే నాగేశ్వరావును పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి జాడి వెంకట్, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు డా. జాడి రామరాజు, ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పళ్ళ బుచ్చయ్య, దళిత మోర్చా జిల్లా అధ్యక్షుడు వావిలాల జనార్దన్, మండల అధ్యక్షులు దుర్గం సమ్మక్క, జానకి రావు, జిల్లా కౌన్సిల్ నెంబర్ గద్దల హరిబాబు, మండల ఉపాధ్యక్షుడు దుర్గం దుర్గారావు, మాజీ ఎంపీటీసీ ఎర్రల ఎల్లయ్య, జనగాం ఆనంద్, నరాల రవి, అజిత్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# దొడ్డు బియ్యంను వెంటనే షిఫ్ట్ చేయాలి

**● ములుగు జిల్లా రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షుడు జన్ను రవి**





**ములుగు జిల్లా,మార్చి 18 (పిసిడబ్ల్యూ న్యూస్):** ములుగు జిల్లాలోని రేషన్ డీలర్ల వద్ద నిలువ ఉన్న దొడ్డు బియ్యాన్ని ప్రభుత్వం వెంటనే లిఫ్ట్ చేయాలని కోరుతూ ములుగు జిల్లా రేషన్ డీలర్లు అందరూ కలిసి ములుగు జిల్లా పౌరసరపరాల అధికారి గారికి వినతిపత్రం అందజేయడం జరిగింది ములుగు జిల్లా డీలర్ల సంఘం అధ్యక్షుడు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం సన్న బియ్యం ప్రజలకు ఇవ్వాలని నిర్ణయించిన అప్పటికే డీలర్ల వద్ద నిలువ ఉన్న దొడ్డు బియ్యం డీలర్ల వద్ద నుండి తీసుకు వెళ్లకుండా తర్వాత తీసుకువెళ్తామని ప్రభుత్వం చెప్పి సంవత్సరం గడిచిన తీసుకపోవడం లేదు అని దానివల్ల బియ్యం పురుగులు పట్టి తుట్టెలు కడుతున్నదిమరియు రాబోయే ఏప్రిల్ మే జూన్ మూడు నెలలకు ఒకేసారి ప్రభుత్వం పంపిణీ చేస్తున్నది బియ్యాన్ని నిలువ ఉంచుకోవడానికి కూడా ఇబ్బంది కలుగుతున్నది రేషన్ దొడ్డు బియ్యాన్ని తీసుకువెళ్తే దాని స్థానంలో మూడు నెలల బియ్యం దింపుకునే అవకాశం ఉంటుంది కావున జిల్లా సివిల్ సప్లై అధికారి వెంటనే బియ్యాన్ని తీసుకు వెళ్లవలసిందిగా ములుగు జిల్లా డీలర్లు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు జన్ను రవి ములుగు జిల్లాలోని మండలాల అధ్యక్షులు కూరాకుల రమాదేవి నరసన్న రాజునాయక్ రాంబాబు సునీల్ కమలాకర్ సుమన్ గాంధీ మరియు జిల్లాలోని డీలర్లు అందరూ పాల్గొన్నారు

# నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరు సుఖసంతోషాలతో ఉండాలి

**● పాడిపంటలతో కళాకలడాలి ● పరాభవ సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**





**ములుగు జిల్లా,మార్చి 18 (పిసిడబ్ల్యూ న్యూస్):** పరాభవ నూతన సంవత్సరంలో జిల్లాలోని ప్రతి ఒక్కరూ సుఖ సంతోషాలతో ఉండాలని, పాడిపంటలు వృద్ధి చెంది రైతుల కళ్ళలో ఆనంద భాష్పాలు వెల్లువిరవాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఒక ప్రకటనలో తెలుపుతూ జిల్లా ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. తెలుగు ప్రజలకు ఉగాది పండుగ ఎంతో గొప్పదైన పండుగని పండుగ సందర్భంగా షడ్రుచులు స్వీకరించడం, దైవంతో భక్తి చాటడం చెప్పుకోదగ్గ విశేషమని అన్నారు. ప్రతి ఒక్కరి భవిష్యత్తులో వివరించే పంచాంగం ఇదే రోజు విలువరించడం ఈ పండుగ ప్రత్యేకత అని ఆయన కొనియాడారు. కొత్త సంవత్సరంలో జిల్లా అన్ని రంగాలలో మరింత అభివృద్ధి సాధించాలని, ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందాలని ఆయన పేర్కొన్నారు.

# 99 రోజుల ప్రణాళికలో పారిశుద్ధ్యంపై దృష్టి

**● ముగ్గు వెంకటాపురంలో విస్తృత పనులు**



**కల్లూరు, మార్చి 18 (పిసిడబ్ల్యూ న్యూస్) :** ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా అమలు చేస్తున్న 99 రోజుల కార్యాచరణలో ముగ్గు వెంకటాపురం గ్రామంలో పారిశుద్ధ్య పనులు వేగవంతంగా కొనసాగుతున్నాయి. గ్రామ సర్పంచ్ వడ్లమూడి బేబీ లక్ష్మీ స్వరాజ్యం ఆధ్వర్యంలో గ్రామంలోని ప్రతి వీధిలో శుభ్రత కార్యక్రమాలు చేపట్టారు. చెత్త తొలగింపు, డ్రైనేజీ పూడికలు తొలగించడం, కాల్వల శుభ్రపరిచే పనులు ముమ్మరంగా నిర్వహిస్తున్నారు. గ్రామంలో పరిశుభ్రమైన వాతావరణం కల్పించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. గ్రామ ప్రజల ఆరోగ్య రక్షణ దృష్ట్యా ఈ పనులను ప్రాధాన్యతగా తీసుకున్నట్లు సర్పంచ్ తెలిపారు. బుధవారం ఈ పారిశుద్ధ్య పనులను కల్లూరు ఎంపీడీవో డి. చంద్రశేఖర్ పరిశీలించారు. జరుగుతున్న పనులపై సంతృప్తి వ్యక్తం చేసిన ఆయన, పనులను మరింత నాణ్యతతో, వేగంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. గ్రామాల్లో శుభ్రత ఉండటం వల్ల వ్యాధులు తగ్గుతాయని, ప్రజలు కూడా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సిబ్బంది, కార్మికులు చురుకుగా పాల్గొని పనులను విజయవంతంగా నిర్వహిస్తున్నారు. గ్రామాన్ని పరిశుభ్రంగా మార్చే లక్ష్యంతో అందరూ కలిసి పని చేయాలని అధికారులు పిలుపునిచ్చారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక ద్వారా గ్రామాభివృద్ధి సాధ్యమవుతుందని, ఇలాంటి కార్యక్రమాలు నిరంతరం కొనసాగించాలని గ్రామ ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# సేవా భావానికి ప్రతీక రంజాన్

- పవిత్ర రంజాన్ సందర్భంగా నిరుపేదలకు తోఫా పంపిణీ
- కల్లూరు రూరల్ సిఐ ముత్తు లింగయ్య



**కల్లూరు, మార్చి 18 (పిసిడబ్ల్యూ న్యూస్) :** రంజాన్ పండుగ సేవాభావానికి ప్రతీక గా నిలుస్తుందని కల్లూరు రూరల్ సీఐ ముత్తు లింగయ్య అన్నారు. పవిత్రమైన రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని కల్లూరు మున్సిపాలిటీలో మానవతా దృక్పథంతో సేవా కార్యక్రమం నిర్వహించారు. పట్టణంలోని అమీరుద్దీన్ గృహంలో నిరుపేదలకు జమాతే ఇస్లాం హింద వారి ఆధ్వర్యంలో కల్లూరు శాఖ ద్వారా రంజాన్ తోఫా పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కల్లూరు రూరల్ సీఐ ముత్తు లింగయ్య హాజరై తన చేతుల మీదుగా నిరుపేదలకు అవసరమైన సరుకులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కల్లూరు రూరల్ సిఐ ముత్తు లింగయ్య మాట్లాడుతూ పేద ప్రజలకు ఆహార పదార్థాలు, నిత్యావసర సరుకులు అందజేసి వారికి ఉపశమనం కలిగించడం చాలా సంతోషమని, రంజాన్ మాసం అనేది దానం, దయ, సహనం, పరస్పర సహకారం అనే విలువలను ప్రతిబింబించే పవిత్ర కాలమని పేర్కొన్నారు. ఉపవాస దీక్షలతో పాటు నిరుపేదలకు సహాయం చేయడం ఈ రంజాన్ మాసం ముఖ్య ఉద్దేశమని తెలిపారు. సమాజంలో ఆర్థికంగా వెనుకబడిన వారిని ఆదుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యతని పిలుపునిచ్చారు. ఇలాంటి కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను పెంపొందిస్తాయని అన్నారు. స్థానికులు ఈ కార్యక్రమాన్ని అభినందిస్తూ, రంజాన్ అందించిన తోఫా తమకు ఎంతో ఉపయోగపడుతుందని ఆనందం వ్యక్తం చేశారు. పండుగ ఆనందాన్ని అందరికీ పంచాలని నిర్వాహకులు ఆకాంక్షించారు. రంజాన్ మాసం శాంతి, సౌభ్రాతృత్వం, సేవా భావానికి ప్రతీకగా నిలుస్తుందని, ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింత విస్తరించాలని ఆకాంక్షించారు. ఎస్ఐ డి హరిత, ముస్లిం మైనార్టీ నాయకులు, మత పెద్దలు పాల్గొన్నారు.

# రంజాన్ సందర్భంగా పేద ముస్లింలకు ఈద్ క తోఫా గిఫ్ట్ ప్యాక్స్ పంపిణీ









**కరీంనగర్ టౌన్ మార్చి 18(పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి తరపున పేద ముస్లింలకు ఈద్ క తోఫా గిఫ్ట్ ప్యాక్స్ పంపిణీ కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. ఈరోజు 15వ డివిజన్ శాంతినగర్‌లో కాంగ్రెస్ జిల్లా మైనారిటీ కార్యదర్శి అజీం ఆధ్వర్యంలో పేద ముస్లింలకు గిఫ్ట్ ప్యాక్స్ పంపిణీ చేశారు. అలాగే 19వ డివిజన్ సాలేనగర్‌లో నగర్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఎండీ చాంద్ ఆధ్వర్యంలో పేద ముస్లిం మహిళలకు గిఫ్ట్ ప్యాక్స్ అందజేశారు. ఇక 17, 18వ డివిజన్ కొత్తపల్లిలో జిల్లా కాంగ్రెస్ మైనారిటీ కార్యదర్శి ఎండీ ముజాహిద్ ఆధ్వర్యంలో గిఫ్ట్ ప్యాక్స్ పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కాంగ్రెస్ మైనారిటీ చైర్మన్ మొహమ్మద్ తాజోద్దీన్ హాజరై గిఫ్ట్ ప్యాక్స్ పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్ని వర్గాల పేదలకు అండగా నిలుస్తున్నారని, ముఖ్యంగా ముస్లిం మైనారిటీల సంక్షేమానికి కట్టుబడి ఉన్నారని తెలిపారు. ప్రతి పేద ముస్లిం కుటుంబం ఈద్ పండుగను సుఖసంతోషాలతో జరుపుకోవాలనే లక్ష్యంతో తెలంగాణ వ్యాప్తంగా ఈద్ క తోఫా గిఫ్ట్ ప్యాక్స్ పంపిణీ చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఇందుకు గాను జిల్లా కాంగ్రెస్ మైనారిటీ విభాగం తరపున ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షుడు శ్రావణ్ నాయక్, డివిజన్ కార్పొరేటర్ పిట్టల జ్యోతి, నూర్ జమీర్, వాజిద్, గడ్డం శ్రీను, హనుమంత రెడ్డి, ఖాజా ఖాన్, జి రమేష్, రాజ్ కుమార్, వాసు రాజు, వికార్, సర్దార్, నేహాల్ అహ్మద్, కలిముద్దీన్, ఎండీ చాంద్, ఆరిఫ్ ఖాన్ పాల్గొన్నారు.

# మల్లంపల్లి మండలం శ్రీనగర్ క్రాస్ వద్ద గంజాయి పట్టివేత

**మల్లంపల్లి మండల ప్రతినిధి మార్చి 18 (పిసిడబ్ల్యూ న్యూస్):** మల్లంపల్లి, శ్రీనగర్ క్రాస్ వద్ద ఎఱ చంద్రశేఖర్ గారు వాహన తనకి చేస్తుండగా ముగ్గురు వ్యక్తులు ఒక బైక్ పై వస్తూ అనుమానాస్పదంగా కనిపించగా వారిని తనిఖీ చేయడానికి వెళ్లగా పారిపోవడానికి ప్రయత్నించగా మా సిబ్బంది సహాయాం తో పట్టుకుని తనికి చేయగా అట్టి బైక్ ట్యాంక్ కవర్ నందు ప్రభుత్వ నిషేధిత 153 గ్రాముల ఎండు గంజాయి లభ్యమైంది.వారిని పట్టుకొని విచారించగావారు 4000/- రూపాయలకు వేరొకరి వద్ద కేజీ గంజాయి కొని వాటిని చిన్న ప్యాకెట్స్ చేసి అమ్మగా మిగిలిన దానిని మల్లంపల్లి, ప్రాంతంలో అమ్మడానికి వస్తుండగా శ్రీనగర్ వద్ద పట్టుబడటం జరిగింది అని ఒప్పుకోవడం జరిగింది .వెంటనే వారిపై కేసు నమోదు చేసి ములుగు జిల్లా JFCM న్యాయమూర్తి ముందు హాజర్పర్చడం జరిగిందిఎవరైనా ప్రభుత్వ నిషేధిత గంజాయి వంటి మత్తు పదార్థాలను విక్రయించిన, సేవించిన చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

# చిలుకోయలపాడు గ్రామంలో విద్యుత్ అధికారులతో గ్రామ సర్పంచ్ ఊడుగుల వెంకన్న సమావేశం

**త్వరలో సమస్యల పరిష్కారం ఏడీఈ హామీతో గ్రామ ప్రజల్లో ఆనందం**





**సీరోల్, మార్చి 18 (పిసిడబ్ల్యూ న్యూస్):** చిలుకోయలపాడు గ్రామంలో నెలకొన్న విద్యుత్ సమస్యల పరిష్కారానికి కీలక ముందడుగు పడింది. గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో విద్యుత్ శాఖ అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై సవివరంగా చర్చించారు. ఈ సమావేశానికి విద్యుత్ శాఖ ఏడీఈతో పాటు సంబంధిత సిబ్బంది, గ్రామ పెద్దలు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు. గ్రామంలో తరచూ జరుగుతున్న విద్యుత్ అంతరాయాలు, లో వోల్టేజ్ కారణంగా గృహ వినియోగదారులు, రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సర్పంచ్ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా సాగు పనుల సమయంలో మోటార్లు సరిగా పనిచేయక రైతులు నష్టపోతున్న పరిస్థితిని వివరించారు. అదేవిధంగా పాడైపోయిన విద్యుత్ స్తంభాలు, పాత లైన్లు, ట్రాన్స్‌ఫార్మర్ సామర్థ్యం తక్కువగా ఉండటం వంటి సమస్యలను కూడా సమావేశంలో ప్రస్తావించారు. సమస్యలను శ్రద్ధగా విన్న ఏడీఈ గ్రామంలో విద్యుత్ పరిస్థితిని పూర్తిగా పరిశీలించి, అవసరమైన చోట మరమ్మతులు చేపట్టడంతో పాటు అదనపు సాంకేతిక చర్యలు తీసుకుంటామని తెలిపారు. లో వోల్టేజ్ సమస్య పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకుని, విద్యుత్ సరఫరా స్థిరంగా ఉండేలా త్వరలో పనులు ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ప్రాధాన్యత ఆధారంగా పనులను పూర్తి చేస్తామని ఆయన పేర్కొన్నారు. విద్యుత్ శాఖ అధికారులు గ్రామ ప్రజలతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకోవడం పట్ల గ్రామస్థులు సంతోషం వ్యక్తం చేశారు. గ్రామ కార్యదర్శి ఎండి యాకూబ్ పాషా, డోర్నకల్ ఏఈ రవి కిరణ్, లైన్ ఇన్స్పెక్టర్ లక్ష్మీకాంత్, ఆదర్శ యూత్ అధ్యక్షులు బాలిన రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

# మల్లంపల్లి అంగన్వాడి సెంటర్లో అంగన్వాడి స్థాయి పర్యవేక్షణ





**మల్లంపల్లి మండల ప్రతినిధి మార్చి 18 (పిసిడబ్ల్యూ న్యూస్):** మల్లంపల్లి గ్రామంలోని మల్లంపల్లి అంగన్వాడి సెంటర్లో అంగన్వాడి స్థాయి పర్యవేక్షణ మరియు సహాయక కమిటీ(ALMSC)కమిటీ నిర్వహించడం జరిగింది .దీనికి ప్రధాన అధ్యక్షులుగా సర్పంచ్ ల్యాద శ్రీనివాస్(శ్యామ్ రావు), ఉపసర్పంచ్ అంకం సురేష్ గారు, వార్డ్ మెంబర్ పంజాల స్వప్న, అంగన్వాడి సూపర్వైజర్ కమరున్నీసా బేగం ,జశీ ప్రతినిధులు ఏఎన్ఎం, ఆశా వర్కర్లు, అంగన్వాడి టీచర్లు, రస్కూల్ హెడ్మాస్టర్ గారు, కిషోర బాలికలు, గర్భిణీ ,బాలింతలు 6 నెలల నుండి 3సంవత్సరాల పిల్లల తల్లులు హాజరు కావడం జరిగింది.ఈ కమిటీని ఉద్దేశించి చైర్ పర్సన్ అయినా సర్పంచ్ గారు మాట్లాడుతూ గర్భిణీ, బాలింతలను ఒకపూట సంపూర్ణ పౌష్టికాహారం అంగన్వాడి సెంటర్ లోనే భోజనం చేయాలని చెప్పడం జరిగింది .3 నుండి ఆరు సంవత్సరాల ప్రీస్కూల్ పిల్లలను అంగన్వాడి సెంటర్ లోనే పూర్వ ప్రాథమిక విద్య అభ్యసించాలని చెప్పడం జరిగింది. అంగన్వాడి సెంటర్లో ఆటపాటలతో కూడిన విద్య ఉంటుందని చెప్పడం జరిగింది. అంగన్వాడి సేవలను వినియోగించుకోవాలని చెప్పారు.ఈ కమిటీని ఉద్దేశించి సూపర్వైజర్ గారు మాట్లాడుతూ ప్రీస్కూల్ పిల్లలను అంగన్వాడి సెంటర్లో పూర్వ ప్రాథమిక విద్య అభ్యసించాలని చెప్పడం జరిగింది. 0 నుండి 5 సంవత్సరాలలోపు పిల్లలను కచ్చితంగా బరువులు, ఎత్తులు, అంగన్వాడీ సెంటర్లో తీసుకోవాలని చెప్పడం జరిగింది .పిల్లల బరువులు ప్రతినెల తీయడం వల్ల పిల్లల్లో ఉండే లోప పోషణ, అతి తీవ్రలోప పోషణ గురించి తల్లులకు చెప్పడం జరిగింది వారికి బాలామృతం గురించి వివరించడం జరిగింది.

# కరీంనగర్ కలెక్టరేట్‌లో ఘనంగా నిర్వహించిన ఇఫ్తార్ విందు ఐక్యత, సౌహార్దం, సేవాస్ఫూర్తికి ప్రతీక





**కరీంనగర్ టౌన్ మార్చి 18(పిసిడబ్ల్యూ న్యూస్):** పవిత్ర రమజాన్ మాసం సందర్భంగా కరీంనగర్ కలెక్టరేట్‌లో ట్రెజరీ శాఖ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమం స్నేహభావం, ఐక్యత, పరస్పర గౌరవానికి ప్రతీకగా నిలిచింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన శ్రీ యు. నాగరాజు, డిప్యూటీ డైరెక్టర్ (డిడి), జిల్లా ట్రెజరీ కార్యాలయం (డిటిఓ), కరీంనగర్ తమ సాన్నిధ్యంతో కార్యక్రమానికి మరింత గౌరవాన్ని చేకూర్చారు. ఆయన ట్రెజరీ గెజిటెడ్ సర్వీస్ అసోసియేషన్, కరీంనగర్ (పాత జిల్లా) అధ్యక్షుడిగా కూడా సేవలందిస్తున్నారు.ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడంలో ట్రెజరీ గెజిటెడ్ సర్వీస్ అసోసియేషన్ (పాత జిల్లా కరీంనగర్) ప్రధాన కార్యదర్శి అహ్మద్ అబ్దుల్ రసూల్ సమన్వయం ముఖ్య పాత్ర పోషించింది.టీఎన్జీఓ అసోసియేషన్ పాత జిల్లా కరీంనగర్ అధ్యక్షుడు కె. కొండయ్య కూడా పాల్గొని, విభాగాల మధ్య ఐక్యతను ప్రతిబింబించారు.ఈ సందర్భంగా ఆరీఫ్ ఇర్ఫాన్ మహ్మద్ ఇచ్చిన ప్రసంగం ఎంతో ప్రేరణాత్మకంగా నిలిచింది. ఆయన రమజాన్ యొక్క విలువలుదయ, సహనం, దానం, సామరస్యాన్ని ప్రతిపాదిస్తూ అందరినీ ఆలోచనలో ముంచెత్తారు. **ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు:** ఎం.డి. షేక్ నిసార్ అహ్మద్, స్టేట్ ప్రెసిడెంట్, యునైటెడ్ టీమ్ శంకర్, అసిస్టెంట్ ట్రెజరీ ఆఫీసర్, మొహమ్మద్ అహ్తెశాముద్దీన్, ఎస్టిఓ, హమీద్ షా ఖాన్, ఎస్టిఓ, అహ్మద్ ఖాన్, ఎస్టిఓ ఎం.డి. అయూబ్ ఖాన్, హెల్త్ శాఖ, మీర్జా రఫీ ఉల్లా, పశు సంవర్ధక శాఖ సజీద్, ఎస్టిఓ ఫరూక్, ఎస్టిఓ జీషాన్, రంజీత్ లు, సీనియర్ అసిస్టెంట్స్ షోయబ్, జూనియర్ అసిస్టెంట్ అలాగే జిల్లా ట్రెజరీ కార్యాలయం, కరీంనగర్ (పాత జిల్లా) సిబ్బంది అందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ ఇఫ్తార్ విందు కేవలం ఆచార కార్యక్రమం మాత్రమే కాకుండా, సామాజిక ఐక్యత, కార్యనిర్వాహక ఐక్యత, సాంస్కృతిక విలువలకు ప్రతిబింబంగా నిలిచింది. విభిన్న శాఖల ఉద్యోగుల మధ్య బంధాలను బలోపేతం చేస్తూ, పరస్పర గౌరవం మరియు ఐక్యతను మరింత పెంపొందించింది.చివరగా అందరూ కలిసి ప్రార్థనలు చేసి ఉపవాస విరమణ చేయడం ద్వారా సౌహార్దభావం మరియు కృతజ్ఞతతో కార్యక్రమం ముగిసింది.

# బ్లాక్ మెయిల్ రాజకీయాలకు కేరాఫ్ అడ్రస్ కౌశిక్ రెడ్డి

**హుజురాబాద్ నియోజకవర్గంలో కౌశిక్ ఆగడాలకు కళ్లెం వేస్తున్నందునే సీపీపై దుష్ప్రచారం**

**సీపీపై.. కౌశిక్ రెడ్డి అసెంబ్లీ సాక్షిగా అబద్దాలు మాట్లాడారు**

**సీపీ ముస్లిం కాబట్టే కావాలని బీఆర్ఎస్ పార్టీ టార్గెట్ చేస్తోంది..?**

**ఎంఐఎం కరీంనగర్ అధ్యక్షుడు గులాం అహ్మద్ హుస్సేన్**

**కరీంనగర్ టౌన్ మార్చి 18(పిసిడబ్ల్యూ న్యూస్):** సమాజ హితం కోసం, కుల, మతాలకతీతంగా అహర్నిశలు పని చేస్తున్న కరీంనగర్ పోలీసు కమిషనర్ గౌష్ ఆలంపై, హుజురాబాద్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి, అసెంబ్లీ సాక్షిగా చేసిన వ్యాఖ్యలు అబద్దాలని, సిపిపై ఆరోపణలు చేస్తున్న ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి బ్లాక్ మెయిలర్ అని ఎంఐఎం పార్టీ కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్, ఒక ప్రకటనలో బురువారం వ్యాఖ్యానించారు. కౌశిక్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను, ముస్లిం సమాజం పక్షాన, ప్రజల పక్షాన పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నట్లు చెప్పారు. వీణవంకలో సమ్మక్క సారక్క జాతర అంశంపై, శాంతిభద్రతల పరిరక్షణ కోసం ఎంతటి వారైనా, చట్టం ఎవరికి చుట్టం కాదని నిరూపించిన సమర్థవంతమైన అధికారి గౌస్ ఆలంపై కక్షగట్టి, ఆయన ముస్లిం కాబట్టి కౌశిక్ రెడ్డి, బిఆర్ఎస్ నేతలు కలిసి టార్గెట్ చేస్తున్నారని ఆరోపించారు. హుజురాబాద్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే పదవిని అడ్డం పెట్టుకొని కౌశిక్ రెడ్డి, ప్రజలపై చేస్తున్న దౌర్జన్యాలు, అవినీతి, అక్రమాలు, చీకటి దందాలను ఉక్కు పాదంతో, సిపి అణచి వేస్తున్నారనే కారణంగా, తన అక్రమ దందాకు సహకరించడం లేదని, పనిగట్టుకుని, మానవతకు మారుపేరైన సీపీపై, ఆధారాలు లేని విమర్శలు చేస్తున్నాడని మండిపడ్డారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఆపార్టీ నాయకులు అధికారాన్ని అడ్డుపెట్టుకొని, భూ ఆక్రమణలు చేసి, స్థానికులను భయభ్రాంతులకు గురిచేసి జైలుకు వెళ్లి వచ్చారని, ఒకఎమ్మెల్యే, మాజీ మంత్రి అనుచరులు దేశం విడిచి వెళ్లిన సంఘటనలను గుర్తు చేశారు. సీపీపై ఆరోపణలు చేయించినంత మాత్రన కౌశిక్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు కడిగిన ముత్యంలా మారిపోరని ఎద్దేవాచేశారు. కరీంనగర్ పౌర సమాజం కుల, మతాల కతీతంగా కరీంనగర్ సిపికి అండగా, మద్దతుగా నిలుస్తుందన్నారు. తక్షణమే బిఆర్ఎస్ పార్టీ పెద్దలు స్పందించి కౌశిక్ రెడ్డి లాంటి బ్లాక్ మెయిలర్లను అరికట్టాలని విజ్ఞప్తి చేశారు. రెండు పర్యాయాలు ముస్లింల ఓట్లతో బీఆర్ఎస్ పార్టీ గెలిచిందని గుర్తు చేశారు. గంగాజమున తహజీబ్ను కాపాడే పనిలో కేసీఆర్, కేటీఆర్ ఉంటే, ముస్లింలను కులం పేరుతో దూషిస్తూ, కౌశిక్ రెడ్డి పార్టీని బద్నాం చేస్తున్నాడని దుయ్యబట్టారు. కౌశిక్ రెడ్డి చేసిన వ్యాఖ్యలకు కరీంనగర్ సీపీకి భేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో కౌశిక్ రెడ్డి చేస్తున్న అవినీతి, అక్రమాలను, చేసిన లీలలను అన్ని ఆధారాలతో సహా బయటపెట్టాల్సి వస్తుందని హెచ్చరించారు.



# విద్యుత్ బస్సులు నేరుగా ఆర్టీసీకే ఇవ్వాలి.. సంతకాల సేకరణలో కార్మికుల డిమాండ్

### యూనియన్‌లపై ఆంక్షలు ఎత్తివేయాలని, పెండింగ్ వేతన సవరణలు అమలు చేయాలని ఎస్‌డబ్ల్యుఎఫ్ నేతల డిమాండ్



**ఖమ్మం, ప్రతినిధి మార్చి 18 (పిసిడబ్ల్యూ న్యూస్):** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా ఖమ్మం ఆర్టీసీ డిపో వద్ద స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ (ఎస్‌డబ్ల్యుఎఫ్ సిఐటియు అనుబంధం) ఆధ్వర్యంలో బుధవారం భారీ సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఖమ్మం డిపో కార్యదర్శి గుగ్గిళ్ల రోశయ్య ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎస్‌డబ్ల్యుఎఫ్ రాష్ట్ర నాయకుడు అల్లంశెట్టి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం కార్మిక హక్కులను దెబ్బతీస్తోందని విమర్శించారు. దశాబ్దాల పోరాటంతో సాధించిన 44 కార్మిక చట్టాలను రద్దు చేసి కేవలం నాలుగు లేబర్ కోడ్‌లుగా మార్చడం వల్ల కార్మికులకు తీవ్ర అన్యాయం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు కార్పొరేట్ సంస్థలకు మేలు చేస్తూ సాధారణ కార్మికుల ప్రయోజనాలను విస్మరిస్తున్నాయని అన్నారు. తెలంగాణ ఆర్టీసీలో యూనియన్‌లపై విధించిన ఆంక్షలను వెంటనే ఎత్తివేయాలని, 2021 మరియు 2025 వేతన సవరణలను అమలు చేయాలని, 2017 వేతన సవరణ అలవెన్సులను తక్షణమే చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వ విధానాల కారణంగా ఆర్టీసీ వంటి ప్రభుత్వ రంగ సంస్థల భవిష్యత్తు ప్రమాదంలో పడుతోందని తెలిపారు. ఖమ్మం రీజియన్ ప్రచార కార్యదర్శి తోకల బాబు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న విద్యుత్ బస్సుల విధానం వల్ల ఆర్టీసీ కార్మికుల ఉద్యోగ భద్రతకు ముప్పు ఏర్పడుతోందని అన్నారు. విద్యుత్ బస్సులను ప్రైవేట్ విధానంలో కాకుండా నేరుగా ఆర్టీసీ యాజమాన్యానికే ఇవ్వాలని, అందుకు అవసరమైన నిధులను ప్రభుత్వాలు సమకూర్చాలని డిమాండ్ చేశారు. మహాలక్ష్మి పథకం ద్వారా సంస్థ బలోపేతం అవుతుందని భావించిన సమయంలో కొత్త విధానాలు ఆర్టీసీని నిర్వీర్యం చేసే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. అదేవిధంగా రిటైర్మెంట్ బెనిఫిట్లు సకాలంలో అందకపోవడం బాధాకరమని, కుటుంబ నియంత్రణ ప్రోత్సాహక ఇంక్రిమెంట్లను రద్దు చేసిన సర్క్యులర్‌ను వెంటనే ఉపసంహరించి ఉద్యోగులకు తిరిగి అమలు చేయాలని కోరారు. రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా నిర్వహించిన ఈ సంతకాల సేకరణ కార్యక్రమంలో ఆర్టీసీ ఉద్యోగులు, కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రభుత్వ విధానాలపై నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు బుగ్గవీటి లింగమూర్తి, బొక్క నాగిరెడ్డి, రాజనాల నాగమల్లేశ్వరరావు, మల్లెబోయిన పెద్ది శ్రీను, సిహెచ్ వీరయ్య, జె.మన్మథరావు, ఆర్.వీ బాబు, బి.భాస్కర్, విశ్రాంత ఉద్యోగులు ఏ.ఎస్.రావు, జేవీలు, కే.ఎన్.చారి తదితరులు, అవుట్‌సోర్సింగ్ డ్రైవర్లు మరియు కార్మిక ప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పరంగా ఈదుల్ ఫితర్ నమాజ్ కోసం పూర్తిస్థాయిలో ఏర్పాట్లు

### సుడా చైర్మన్ నరేందర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్

### రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన ఎంఐఎం నేత గులాం అహ్మద్ హుస్సేన్

### సాలెహ్ నగర్ ఈద్గా వద్ద ఏర్పాట్లను పరిశీలించిన సుడా చైర్మన్, సి.పి, మున్సిపల్ కమిషనర్.. ఎంఐఎం, కాంగ్రెస్ నేతలు







**కొత్తపల్లి మార్చి 18(పిసిడబ్ల్యూ న్యూస్):** పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని ముస్లింలు భక్తిశ్రద్ధలతో ఆచరించే ఈద్-ఉల్-ఫితర్ నమాజ్ ఏర్పాట్లను ప్రభుత్వ పరంగా నగరంలోని అన్ని ఈద్గాలలో ప్రభుత్వపరంగా ఏర్పాట్లను పూర్తిస్థాయిలో చేస్తున్నట్లు సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి తెలిపారు. బుధవారం పోలీసు కమిషనర్ గౌష్ ఆలం, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, ఎంఐఎం కరీంనగర్ అధ్యక్షుడు గులాం అహ్మద్ హుస్సేన్, కాంగ్రెస్ నగర అధ్యక్షుడు అంజన్ కుమార్, ట్రైనీ ఐపీఎస్ సోహం, రూరల్ ఏసీపీ విజయ్ కుమార్, ఎంఐఎం కాంగ్రెస్ కార్పొరేటర్లతో కలిసి ఆయన రేకుర్తి సాలెహ్ నగర్ చేరుకొని ఏర్పాట్లను పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈద్-ఉల్-ఫితర్ రమజాన్ నమాజ్ ఆచరించేందుకు సుమారు 25వేల మంది పెద్ద ఎత్తున ముస్లిం సోదరులు తరలిరానున్న నేపథ్యంలో ప్రభుత్వపరంగా చేస్తున్న ఏర్పాట్లు, వసతులు అందరికీ సౌకర్యవంతంగా చేశామని చెప్పారు. గులాం అహ్మద్ హుస్సేన్ మాట్లాడుతూ నగరంలోని అన్ని ఈద్గాల వద్ద ఎంఐఎం పార్టీ విజ్ఞప్తి మేరకు ప్రభుత్వపరంగా ఏర్పాట్లు ఘనంగా జరుగుతున్నాయని పేర్కొన్నారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందువల్ల అధికారులు నమాజ్ ఆచరించేందుకు వచ్చే వృద్ధుల కోసం ప్రత్యేక ఏర్పాట్లను చేయాలని, షామియానాలతోపాటు త్రాగునీటి సౌకర్యాన్ని కల్పించాలన్నారు. ఒకవేళ వర్షం కురిసే సూచన ఉంటే వాటర్ ప్రూఫ్ టెంట్లను సైతం అందుబాటులోకి తేవాలని అధికారులను కోరారు. ప్రత్యేకంగా ఆర్టిసి వర్క్ షాప్ వరకు సౌండ్ సిస్టం వినిపించేలా ఏర్పాట్లు చేయాలని మున్సిపల్ కమిషనర్ కు విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ పరంగా సకల ఏర్పాట్లను చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డికి, మంత్రులు శ్రీధర్ బాబుకు, పొన్నం ప్రభాకర్లకు, సుడా చైర్మన్ నరేందర్ రెడ్డి కి, గులాం అహ్మద్ కృతజ్ఞతలు తెలిపారు. ట్రాఫిక్ ఏర్పాట్లపై పోలీసు అధికారులతో, సిపి గౌష్ ఆలం సమీక్ష నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఎంఐఎం నేతలు సయ్యద్ బర్కత్ అలీ, అబ్బాస్ సమీ, ఎంఐఎం పార్టీ కార్పొరేటర్లు మొహసీన్ మొహియుద్దీన్, మాజిద్ హుస్సేన్, సయ్యద్ బియబాని ఇబ్రహీం, మాజీ డిప్యూటీ మేయర్ అబ్బాస్ సమీ, రేకుర్తి కార్పొరేటర్ మాధవి కృష్ణ గౌడ్, ఎంఐఎం నాయకులు నాయకులు బాబుజానీ, సురేష్, రాజు, షబ్బీర్, యాఖూబ్, మజారోద్దీన్, కాంగ్రెస్ నాయకులు ఇక్రామ్ సికిందర్, ఇమ్రాన్, వసీం, తదితరులు పాల్గొన్నారు.

# ఈద్ ఉల్ ఫితర్ శుభాకాంక్షలు ముఫ్తి ఖియాస్ మొహియుద్దీన్ సందేశం

**కరీంనగర్ టౌన్ మార్చి 18(పిసిడబ్ల్యూ న్యూస్):** పవిత్ర రంజాన్ మాసం ముగింపు సందర్భంగా జరుపుకునే ఈద్ ఉల్ ఫితర్ పర్వదినం సందర్భంగా మదర్సా అరబియా హిఫ్జుల్ ఖురాన్ ప్రిన్సిపాల్ ముఫ్తి ఖియాస్ మొహియుద్దీన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈద్ ఉల్ ఫితర్ కేవలం ఒక పండుగ మాత్రమే కాకుండా, రంజాన్ మాసంలో పాటించిన ఉపవాసాలు, క్రమశిక్షణ మరియు ఆత్మపరిశుద్ధి ఫలితంగా అల్లాహ్ ప్రసాదించిన గొప్ప బహుమతి అని పేర్కొన్నారు. రంజాన్ ద్వారా మనం నేర్చుకున్న సహనం, త్యాగం, మరియు పరస్పర ప్రేమ భావాలు సమాజంలో సానుకూల మార్పులకు దారితీస్తాయని అన్నారు. సమాజంలో ఐక్యత, సోదరభావం, శాంతి నెలకొల్పడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆయన పిలుపునిచ్చారు. పేదలు, అనాథలు, వెనుకబడిన వర్గాల వారిని ఈ పండుగ ఆనందాల్లో భాగస్వాములను చేసినప్పుడే ఈద్ యొక్క నిజమైన అర్థం సార్థకమవుతుందని తెలిపారు. ద్వేషాలను విడిచిపెట్టి ప్రేమ, గౌరవం, మరియు పరస్పర సహకారంతో కూడిన సమాజ నిర్మాణానికి అందరూ కృషి చేయాలని ఆయన కోరారు. దేశ ప్రజలందరికీ ఈద్ ఉల్ ఫితర్ శుభాకాంక్షలు తెలియజేశారు.



# ఇసుక రవాణా నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

### • ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు మాత్రమే ఇసుక లోడింగ్ చేయాలి • నెంబర్ ప్లేట్ లేని ఇసుక ట్రాక్టర్లకు అనుమతి ఇవ్వకూడదు: ఎస్సై సతీష్



**చిట్యాల మార్చి 18 (పిసిడబ్ల్యూ న్యూస్):** చిట్యాల మండలంలోని కాల్వపెల్లి ఇసుక క్వారీ వద్ద ఇసుక లోడింగ్ చేసే కూలీలకు మరియు ట్రాక్టర్ యజమానులకు చిట్యాల ఎస్ఐ పోచంపల్లి సతీష్ పలు కీలక సూచనలు జారీ చేశారు. క్వారీ వద్ద క్షేత్రస్థాయిలో పర్యటించిన ఆయన, ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇసుక రవాణా జరగాలని స్పష్టం చేశారు. **నిర్దేశిత సమయం:** ప్రభుత్వ నిబంధనల మేరకు ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు మాత్రమే ట్రాక్టర్లకు ఇసుక లోడింగ్ చేయాలి. **నెంబర్ ప్లేట్ తప్పనిసరి:** నెంబర్ ప్లేట్ లేని ట్రాక్టర్లకు ఎట్టి పరిస్థితుల్లోనూ ఇసుక పోయరాదు. ప్రతి ట్రాక్టర్‌కు స్పష్టమైన నెంబర్ ప్లేట్ ఉండాలి. **పత్రాల లభ్యత:** ట్రాక్టర్ యజమానులు తప్పనిసరిగా వాహనానికి సంబంధించిన ఇన్స్యూరెన్స్ కలిగి ఉండాలి. అలాగే డ్రైవర్ల వద్ద చెల్లుబాటు అయ్యే డ్రైవింగ్ లైసెన్స్ ఉండాలి. **మైనర్ డ్రైవింగ్‌పై నిషేధం:** మైనర్లు ఎవరైనా ట్రాక్టర్ నడిపినట్లు తెలిస్తే, సదరు వాహన యజమానులపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. నిబంధనలు అతిక్రమించి అక్రమంగా లేదా సరైన పత్రాలు లేకుండా ఇసుక రవాణా చేస్తే అట్టి ట్రాక్టర్లపై కేసులు నమోదు చేస్తామని ఎస్ఐ హెచ్చరించారు. శాంతిభద్రతల పరిరక్షణకు మరియు ప్రభుత్వ నిబంధనల అమలుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.

# బోడె రామచంద్ర యాదవ్‌పై విమర్శలు తగదు..

### కూటమి ప్రభుత్వ నాయకులకు బీసీవై పార్టీ నాయకుల సవాల్.

### కాణిపాకంలో ప్రమాణానికి మేము సిద్ధం



**ఏపీ: అన్నమయ్య జిల్లా: పుంగనూరు: మార్చి 18 (పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి) :** బీసీవై పార్టీ అధినేత బోడె రామచంద్ర యాదవ్ పై కూటమి ప్రభుత్వ నాయకులు విమర్శించడం తగదని బీసీవై పార్టీ పుంగనూరు నియోజకవర్గ కన్వీనర్ హరిబాబు మండిపడ్డారు. పట్టణంలోని భగత్ సింగ్ కాలనీ వద్ద గల పార్టీ కార్యాలయంలో ఆయన మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. కూటమి ప్రభుత్వంలోని నాయకులు ప్రభుత్వాలు మారినప్పుడు పార్టీలు మారుతున్నారని ఆయన ఎద్దేవా చేశారు. చేశారు. తమ నాయకుడు బోడె రామచంద్ర యాదవ్, వైసీపీపార్టీతో తొత్తుగా వ్యవహరిస్తున్నారని కూటమి నాయకులు విమర్శించడం పట్ల వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎల్లవేళలా ప్రజల పక్షాన నిలబడి ప్రజల కోసం పోరాడుతున్న రామచంద్ర యాదవ్ కు వస్తున్న ఆదరణ చూసి కూటమి నాయకులు ఓర్వలేక చౌకబారు విమర్శలు చేస్తున్నారన్నారు. రామచంద్ర యాదవ్ పై చేస్తున్న విమర్శనలకు కాణిపాకం వరసిద్ధి వినాయక స్వామి ఆలయంలో ప్రమాణానికి సిద్ధమా అంటూ కూటమి నాయకులకు ఆయన సవాల్ విసిరారు.

# దివ్యాంగ శక్తి ఉచిత బస్సును ప్రారంభించిన కూటమి నాయకులు



**ఏపీ: అన్నమయ్య జిల్లా: పుంగనూరు: మార్చి 18 (పి సి డబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** పుంగనూరు పట్టణంలోని ఆర్టీసీ బస్టాండులో బుధవారం దివ్యాంగ శక్తి ఉచిత ఆర్టీసీ బస్సు పథకంను ప్రారంభించారు. డిపో మేనేజర్ దినేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి కూటమి నాయకులు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి దివ్యాంగశక్తి పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏఎంసీ చైర్మన్ శమీపతి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతిష్టాత్మకంగా దివ్యాంగుల భద్రతను దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర వ్యాప్తంగా దివ్యాంగ శక్తి ఉచిత బస్సును ప్రారంభించడం జరిగింది అన్నారు. కూటమి ప్రభుత్వం నేతృత్వంలో రాష్ట్ర ప్రజలకు సంక్షేమ పథకాలను అందించడమే కూటమి ప్రభుత్వం లక్ష్యమని ఆయన తెలిపారు. ఆర్టీసీ డిపో మేనేజర్ దినేష్, ఎన్డీఏ కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉగాది శుభాకాంక్షలు తెలిపిన గ్రామ సర్పంచ్ ఊడుగుల వెంకన్న



**సీరోల్, మార్చి 18 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని చిలుకొయలపాడు గ్రామ ప్రజలకు గ్రామ సర్పంచ్ ఊడుగుల వెంకన్న హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. తెలుగు నూతన సంవత్సర ఆరంభమైన ఉగాది ప్రతి ఇంటా సంతోషాలు, సిరిసంపదలు, ఆరోగ్యం మరియు విజయాలను తీసుకురావాలని ఆకాంక్షిం చారు. ఈ పర్వదినం కొత్త ఆశయాలకు నాంది పలుకుతుందని, ప్రతి ఒక్కరూ సానుకూల ఆలోచనలతో కొత్త సంవత్సరాన్ని ఆరంభించాలని సూచించారు. గ్రామ అభివృద్ధి ప్రజల సహకారంతోనే సాధ్యమవుతుందని పేర్కొన్న ఆయన, గత సంవత్సరం గ్రామంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజలు అందించిన సహకారం అభినందనీయమని అన్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు కృషి కొనసాగుతుందని తెలిపారు. తాగునీరు, రహదారులు, విద్యుత్, పారిశుద్ధ్యం వంటి మౌలిక వసతుల మెరుగుదలపై ప్రత్యేక దృష్టి సారిస్తామని వెల్లడించారు. ఉగాది పండుగ మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని పేర్కొన్న సర్పంచ్ వెంకన్న, కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా పండుగను జరుపుకోవాలని ప్రజలకు సూచించారు. పరస్పర ప్రేమాభిమానాలు, ఐక్యత భావనతో గ్రామంలో శాంతి, సౌభ్రాతృత్వ వాతావరణం కొనసాగాలని ఆకాంక్షించారు. కొత్త సంవత్సరం ప్రతి రైతుకు మంచి పంటలు, యువతకు మంచి అవకాశాలు, విద్యార్థులకు విద్యలో విజయాలు తీసుకురావాలని కోరుతూ, గ్రామ ప్రజలందరూ సుఖశాంతులతో జీవించాలని ఆయన ఆకాంక్షించారు. చివరగా గ్రామ ప్రజలందరికీ మరోసారి ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న చల్లా బాబు రెడ్డి..



**ఏపీ: అన్నమయ్య జిల్లా: పుంగనూరు: మార్చి 18 (పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** పుంగనూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ చల్లా బాబు రెడ్డి బుధవారం రొంపిచర్ల మండలం బండకింద పల్లె గ్రామంలో ముస్లిం సోదరులతో కలిసి ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మైనార్టీ సోదరులతో కలిసి ఇఫ్తార్ విందులో పాల్గొనడం చాలా సంతోషదాయకమని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం మైనార్టీలకు అండగా ఉంటుందని ఆయన తెలిపారు. అనంతరం గ్రామంలోని మైనార్టీ సోదరులకు రంజాన్ తోఫాను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ సోదరులు మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడే తెలుగు నూతన సంవత్సరం ప్రారంభం

**-నేడే ఉగాది - ఉగాది పండుగ విశిష్టత**

**తొర్రూరు ప్రతినిధి, మార్చి 18(పిసిడబ్ల్యూ న్యూస్):** తెలుగు నూతన సంవత్సరం అనగానే అందరికీ గుర్తుకు వచ్చేది పంచాంగ శ్రవణం, మామిడికాయ, కొత్త చింతపండు, బెల్లం , యాప పువ్వు తో చేసుకునే ఉగాది పచ్చడి. తీపి చేతుల పండుగ ఉగాది. ఈ తెలుగు సంవత్సరం పరా భావ నామ సంవత్సరం. యుగ్మము అనగా 2 ఉగా అంటే నక్షత్రం ,రాత్రి ,పగలు ఏర్పడిన రోజు ఉగాది ప్రారంభం అయిన రోజును ఉగాది అంటారు. ప్రతి సంవత్సరం ఒకసారి గుర్తు చేసుకుంటకు జరుపుకునే పండుగ ఉగాది. సూర్యోదయం కన్నా ముందు లేచి సముద్ర స్నానం లేదా చన్నీళ్ల స్నానం చేసి నూతన వస్త్రాలు ధరించడం ఇంటి గుమ్మం మామిడి ఆకులు, పూలదండలతో అలంకరణ చేస్తారు. గృహంలో ఉన్న దేవతలందరిని




శుభ్రంగా చేసుకొని మంచిగా అలంకరించుకొని ఆరాధన చేయడం ఉగాది పచ్చడి చేయడం నూతన పంచాంగాన్ని పూజించడం అలాగే పసుపు కుంకుమలతో తమలపాకుపై బ్రహ్మాస్త్రం అని తయారు చేసుకోవడం తయారు చేసుకున్న ఉగాది పచ్చడిని దేవుడికి సమర్పించి కుటుంబ సభ్యులందరూ ఉగాది పచ్చడి సేవించడం వస్తున్న ఆచారం. ఉగాది పండుగ



రోజున ఇంట్లో కుటుంబ సభ్యులతో అందరూ కలిసి భోజనం చేస్తారు. అనంతరం కొత్త మామిడికాయ ,కొత్త చింతపండు ,బెల్లం తో చేసుకున్న పాయసాన్ని సేవించడం సాయంత్రం దేవాలయానికి వెళ్లి దర్శించుకుని పంచాంగ శ్రవణంలోని మనకు కావలసిన విశిష్ట విశేషాలను పంచాంగ శ్రవణం చేసే వారిని అడిగి తెలుసుకుంటారు.

## జూదగాళ్లపై చిట్యాల పోలీసుల ఉక్కుపాదం

**● ఏడుగురి అరెస్ట్: చిట్యాల ఎస్ఐ సతీష్**



**చిట్యాల మార్చి 18(పిసిడబ్ల్యూ న్యూస్):** చిట్యాల మండలం జూకల్ గ్రామంలో సాయంత్రం అక్రమంగా జూదం (పేకాట) ఆడుతున్న ఏడుగురు వ్యక్తులను చిట్యాల పోలీసులు అరెస్ట్ చేశారు. జూకల్ గ్రామ శివారులో కొంతమంది వ్యక్తులు 'మూడు ముక్కలాట' ఆడుతున్నారనే నమ్మకమైన సమాచారం మేరకు, చిట్యాల ఎస్ఐ పోచంపల్లి సతీష్ తన సిబ్బందితో కలిసి ఆకస్మిక దాడి నిర్వహించారు. పోలీసులను చూడగానే నిందితులు పారిపోవడానికి ప్రయత్నించగా, అప్రమత్తమైన పోలీసులు వారిని వెంబడించి పట్టుకున్నారు. **స్వాధీనం చేసుకున్న వస్తువులు:** నగదు: 3,500/- **52 పేకాట ముక్కలు** ఈ సందర్భంగా ఎస్ఐ సతీష్ మాట్లాడుతూ, యువత వ్యసనాలకు బానిసలై తమ జీవితాలను, కుటుంబాలను నాశనం చేసుకోవద్దని తీవ్రంగా హెచ్చరించారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని, ఎవరైనా జూదానికి పాల్పడితే ఉపేక్షించే ప్రసక్తి లేదని స్పష్టం చేశారు.

## జమియతుల్ హుఫ్ఫాజ్ ఆధ్వర్యంలో రంజాన్ పండుగ సామాగ్రి పంపిణీ..

**కరీంనగర్ టౌన్ మార్చి 18(పిసిడబ్ల్యూ న్యూస్):** పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ధనికులతో సమానంగా పేదల ముఖాల్లో పండుగ పూట పండుగ సంతోషాలు వెల్లి విరియాలని ఈ దృఢమైన సంకల్పంతోనే పేదలకు వంట సామాగ్రిని పంపిణీ చేసినట్లు డాక్టర్ అబ్దుల్ ఖుద్దూస్ అన్నారు. బుధవారం నాకా చౌరస్తాలో జమియతుల్ హుఫ్ఫాజ్ కార్యాలయంలో నెలవారీ సమావేశం అధ్యక్షుడు హాఫిజ్ మంఖబాత్ శఖాన్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా గ్రామీణ ప్రాంతాల్లో మస్జిద్ లలో పని చేస్తున్న ఇమాం లకు, వారి కుటుంబ సభ్యులకు పండుగ బట్టలతో పాటు ఈద్ ప్యాక్ లను పంపిణీ చేశారు. ఈసందర్భంగా



డాక్టర్ అబ్దుల్ ఖుద్దూస్, హాఫిజ్ జియావుల్లాహ్ ఖాన్ లు మాట్లాడుతూ ధనికులపై పేదలకు హక్కు కల్పించినటువంటి ఏకైక ధర్మం ఇస్లామని రంజాన్ మాసంలో పేదవాళ్లకు ఆకలి తీర్చడానికి బియ్యం పప్పు నూనెలు పిండి తదితర వంట సామాగ్రిని పంపిణీ చేశామని కొందరికి నగదు తో పాటు దుస్తులను పంపిణీ చేశామని తెలిపారు. ఎవరైతే అల్లాహ్ వారిని వారికి స్వర్గ భోజనాలను అందజేస్తాడని, ఎవరైతే పవిత్ర రంజాన్ మాసంలో పేదవారికి బట్టలు పంపిణీ చేస్తారో అల్లా వారి కోసం స్వర్గ దుస్తులను అందజేస్తారని మహనీయ మహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లం పేర్కొన్నారని చెప్పారు. అందుకే పవిత్ర రంజాన్ మాసంలో ధారుల్ ఖైర్ వారి సహకారంతో సహకారంతో ఇమామ్ ల కుటుంబ సభ్యులకు బట్టలు పంపిణీ చేసి వారి జీవితాల్లో సుఖ సంతోషాలు వెలివిర్యాలని అల్లాహ్ ను ప్రార్థించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జమీయతుల్ హుఫ్ఫాజ్ బాధ్యులు హాఫిజ్ వసిముద్దీన్, మౌజ్జమ్ హుస్సేన్, హాఫిజ్ సయ్యద్ రిజ్వాన్, ఫరీదుద్దీన్ అంజత్, దారుల్ ఖైర్ సామాజిక కార్యకర్తలు నజీబ్, అహ్మద్ అల్ జైది, ఆమెర్ అల్ జైది, అజీమ్ ఖాన్, అబ్దుల్ వసి తదితరులు పాల్గొన్నారు.

## మార్చి 25న పెన్షనర్ల 'బ్లాక్ డే'

**- పెన్షన్ వాలిడేషన్ యాక్ట్‌ను రద్దు చేయాలి**

**- ప్రధానికి మహా విజ్ఞాపన పంపనున్న పెన్షనర్లు**

**- రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎం. సుబ్బయ్య, తాళ్ళూరి వేణు గోపాల్**




**ఖమ్మం ప్రతినిధి, మార్చి 18 (పిసిడబ్ల్యూ న్యూస్) :** పెన్షన్ హక్కులను హరించేలా ఉన్న పెన్షన్ వాలిడేషన్ యాక్ట్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా మార్చి 25న 'బ్లాక్ డే'ను నిర్వహించనున్నట్లు రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు ఎం. సుబ్బయ్య, ప్రధాన కార్యదర్శి తాళ్ళూరి వేణు తెలిపారు. ఈ మేరకు వారు బుధవారం విడుదల చేసిన ప్రకటనలో 2025 మార్చిలో పార్లమెంట్ ఆమోదించిన పెన్షన్ వాలిడేషన్ యాక్ట్‌కు వ్యతిరేకంగా పెన్షనర్లు తీవ్ర ఆందోళనలు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. ఈ చట్టం వల్ల పెన్షన్ హక్కులు దెబ్బతింటాయని వారు ఆందోళన వ్యక్తం చేశారు. పెన్షనర్ల హక్కులను పరిరక్షించాలనే ఉద్దేశంతో రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈనెల 25న ఖమ్మం జిల్లా కలెక్టర్ ద్వారా భారత ప్రధానికి మహా విజ్ఞాపన పత్రాన్ని పంపనున్నట్లు వారు వెల్లడించారు. పెన్షనర్ల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించి, వివాదాస్పద చట్టాన్ని రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు.

## 'యశోద'లో వెన్నెముక సమస్యలకు ఆధునిక వైద్యం

**- సోమాజిగూడ యశోద హాస్పిటల్‌కు చెందిన డాక్టర్ మధుకిరణ్ యార్లగడ్డ**

**- ఖమ్మం రోగికి విజయవంతమైన శస్త్రచికిత్స**

**- నరాలకు హాని తగ్గించే నూతన సాంకేతికతలు**

**ఖమ్మం ప్రతినిధి, మార్చి 18 (పిసిడబ్ల్యూ న్యూస్) :** హైదరాబాద్ సోమాజిగూడ యశోద హాస్పిటల్‌లో వెన్నెముక సమస్యలకు ఆధునిక వైద్యం మంచి ఫలితాన్ని ఇస్తుందని సోమాజిగూడ యశోద హాస్పిటల్‌కు చెందిన ప్రముఖ వైద్యులు డాక్టర్ మధుకిరణ్ యార్లగడ్డ అన్నారు. ఖమ్మం నగరంలోని యశోద మెడికల్ సెంటర్‌లో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో హైదరాబాద్ సోమాజిగూడ యశోద హాస్పిటల్‌కు చెందిన ప్రముఖ వైద్యులు డాక్టర్ మధుకిరణ్ యార్లగడ్డ వెన్నెముక సమస్యలపై ఆధునిక చికిత్స వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ... ఖమ్మం ప్రాంతానికి చెందిన 55 ఏళ్ల కందుల సూరమ్మ తీవ్రమైన వెన్నునొప్పితో ఆస్పత్రికి రావడంతో పరీక్షలు నిర్వహించగా,





వెన్నుపూస ముందుకుజారి నరాల బలహీనత ఏర్పడినట్లు గుర్తించారు. వెంటనే టీఎల్ఐఎఫ్ (ట్రాన్స్‌ఫార్మినల్ లంబార్ ఇంటర్‌బాడీ ఫ్యూజన్) పద్ధతిలో శస్త్రచికిత్స చేసి, జారిన వెన్నుపూసను సరిచేసి స్థిరపరిచినట్లు తెలిపారు. ఈ శస్త్రచికిత్సలో నరాలకు నష్టం కలగకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంటారని, ఎక్కువగా వంగి పని చేసే వారు, బరువులు మోసే వారికి ఈ సమస్యలు ఎక్కువగా వస్తాయని పేర్కొన్నారు. ఈ సమస్యల వల్ల రోజువారీ పనులు చేయడంలో ఇబ్బందులు ఎదురవుతాయని చెప్పారు. అత్యంత క్లిష్టమైన వెన్నెముక సమస్యల పరిష్కారంలో కూడా డాక్టర్ మధుకిరణ్ అనుభవం గల వైద్యుడిగా పేరుగాంచారని తెలిపారు. గతంలో విఫలమైన శస్త్రచికిత్సలను సరిచేయడం, వెన్నెముకలో పలు స్థాయిల్లో ఎముకలను అతికించడం, గాయాలు, ట్యూమర్ల చికిత్సలో ఆయన నైపుణ్యం ఉన్నట్లు వెల్లడించారు. శస్త్రచికిత్సకు ముందు కంప్యూటర్ ఆధారిత ప్రణాళిక, ఆపరేషన్ సమయంలో 'న్యూరో మానిటరింగ్' ద్వారా నరాల రక్షణ వంటి ఆధునిక విధానాలను ఉపయోగిస్తున్నారని తెలిపారు. మినిమల్ ఇన్వాసివ్ స్పైన్ చికిత్సలో కొత్త ప్రమాణాలను నెలకొల్పుతూ, రోగులకు త్వరగా కోలుకునే అవకాశాలు కల్పిస్తున్నారని చెప్పారు. సింగపూర్ వంటి అంతర్జాతీయ సంస్థల్లో శిక్షణ పొందిన డాక్టర్ మధుకిరణ్, స్కోలియోసిస్ సవరణ వంటి క్లిష్ట శస్త్రచికిత్సల్లో కూడా విశేష ప్రతిభ కనబరుస్తున్నారని పేర్కొన్నారు. మేనేజర్ శ్రీధర్ రావు, అసిస్టెంట్ మేనేజర్ కె.బాలకృష్ణ, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

## టీజేఏ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఉపేందర్ నియామకం

**- నియామక పత్రం అందజేసిన వ్యవస్థాపక అధ్యక్షుడు ఉప్పల లక్ష్మణ్**

**- జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్న ఉపేందర్**




**ఖమ్మం ప్రతినిధి, మార్చి 18 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ (టీజేఏ) రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా సీకే న్యూస్ చైర్మన్ ఉపేందర్‌ను నియమిస్తూ టీజేఏ వ్యవస్థాపక అధ్యక్షుడు ఉప్పల లక్ష్మణ్ నియామక పత్రాన్ని అందజేశారు. ఇదే సందర్భంగా ఉమ్మడి ఖమ్మం జిల్లాకు ఇన్‌చార్జ్‌గా అదనపు బాధ్యతలను కూడా అప్పగించారు. ఈ సందర్భంగా ఉప్పల లక్ష్మణ్ మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా టీజేఏ యూనియన్‌ను మరింత బలోపేతం చేయాలని, జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ ముందుండి కృషి చేయాలని సూచించారు. నియామక పత్రం అందుకున్న అనంతరం ఉపేందర్ స్పందిస్తూ, తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని, వర్కింగ్ జర్నలిస్టుల హక్కుల కోసం నిరంతరం పోరాటం కొనసాగిస్తానని తెలిపారు. యూనియన్‌లో కీలక బాధ్యతలు అప్పగించేందుకు సహకరించిన రాష్ట్ర అధ్యక్షుడు రమణారావు, ఖమ్మం జిల్లా అధ్యక్షుడు జీఎన్ స్వామికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీజేఏ వ్యవస్థాపక అధ్యక్షుడు ఉప్పల లక్ష్మణ్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బిజిగిరి శ్రీనివాస్, రాష్ట్ర అధ్యక్షుడు రమణారావు, ఎన్‌యూజేఐ ఉపాధ్యక్షుడు రాజేంద్రనాద్, ప్రధాన కార్యదర్శి గౌరీ, రాష్ట్ర యూనియన్ నాయకులు, జిల్లా అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## మందుల సామేలు ఇంటిపై దాడి దుర్మార్గ చర్య

**- ఖండించిన దళిత సంఘాలు**

**- బండి సంజయ్‌పై చర్యలు తీసుకోవాలన్న డిమాండ్**

**- దళితులపై దాడులు ఆగకపోతే ఉద్యమమే**

**ఖమ్మం ప్రతినిధి, మార్చి 18 (పిసిడబ్ల్యూ న్యూస్):** తుంగతుర్తి నియోజకవర్గ దళిత ఎమ్మెల్యే మందుల సామేలు ఇంటిపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలంగాణ మాదిగ హక్కుల దండోరా (టీఎంహెచ్‌డీ) రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కొరిపల్లి శ్రీనివాస్ తెలిపారు. బీజేపీ, ఆర్ఎస్ఎస్‌కు చెందిన మతోన్మాద, మనువాద శక్తులు ఈ దాడికి పాల్పడ్డాయని ఆరోపిస్తూ, బాధ్యులపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కేంద్ర హోంశాఖ సహాయక మంత్రి బండి సంజయ్‌పై కూడా తీవ్ర విమర్శలు గుప్పిస్తూ, ఆయన వ్యాఖ్యలు దళితుల మనోభావాలను దెబ్బతీసే విధంగా ఉన్నాయని అన్నారు. దళిత ఎమ్మెల్యే మందుల సామేలు జోలికి వస్తే సహించబోమని హెచ్చరిస్తూ, దళితుల శక్తి ఏమిటో చూపిస్తామని స్పష్టం చేశారు. దళితులపై కుల వివక్షత చూపినట్లయితే క్షమాపణ చెప్పాలని, లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని తెలిపారు. ఎమ్మెల్యే ఇంటిపై దాడి చేసిన వారిపై ఎస్సీ, ఎస్టీ చట్టాల కింద కేసులు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో దళిత సంఘాల ఆధ్వర్యంలో ఉద్యమ కార్యాచరణను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు పడిశాల వెంకన్న మాదిగ, జిల్లా ప్రచార కార్యదర్శి కనకపూడి వీరస్వామి మాదిగ, ఖమ్మం నియోజకవర్గ ఇన్‌చార్జ్ మందుల సామేలు ఇంటిపై దాడి ఖండన ముత్తయ్య మాదిగ, మధిర నియోజకవర్గ ఇన్‌చార్జ్ బొడ్డు వెంకయ్య బాబు మాదిగ, శ్రీను మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోండి: మంత్రి ఎన్ఎండి ఫరూక్

**నంద్యాల,మార్చి 18 (పిసిడబ్ల్యూ న్యూస్):** గ్రామీణ , పట్టణ ప్రాంతాల్లో ఉన్న నిరుద్యోగ యువతీ , యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా నంద్యాలలో మార్చి 25 తేదీ స్థానిక ఎన్టీఆర్ షాది ఖానా నందు జాబ్ మేళాను నిర్వహించడం జరుగుతుందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయం (రాజ్ టాకీస్) నందు జాబ్ మేళాకు సంబంధించిన పోస్టర్ ను డిస్టిక్ స్కిల్ డెవలప్మెంట్ ఆఫీసర్ శ్రీకాంత్ రెడ్డి , ప్లేస్మెంట్ ఆఫీసర్ సుబ్బన్న , స్కిల్ హబ్ కోఆర్డినేటర్ మస్తాన్ వలి తో కలిసి మంత్రి ఎన్ఎండి ఫరూక్ పోస్టర్లను రిలీజ్ చేశారు. ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ నంద్యాల నియోజకవర్గ మరియు చుట్టుపక్కల ప్రాంతాల నిరుద్యోగ యువతీ యువకులకు నిర్వహించిన జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలన్నారు . 13 కంపెనీలు జాబ్ మేళాలో పాల్గొనబోతున్నాయని . దాదాపు 920 పైగా ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నాయన్నారు . నిరుద్యోగులు నిరుత్సాహ పడాల్సిన అవసరం లేదని ప్రతి నెల జాబ్ మేళాను నిర్వహించడం జరుగుతుందన్నారు . 20 లక్షల ఉద్యోగాలు ఐదు సంవత్సరాలలో ఇవ్వాలనేదే తెలుగుదేశం పార్టీ ఆశయమన్నారు . ఈ ఆశయానికి అనుగుణంగా మంత్రివర్యులు నారా లోకేష్ గారు సారథ్యంలో ఖచ్చితంగా సాధిస్తామని ప్రతి నిరుద్యోగికి ఉద్యోగ అవకాశం కల్పించే బాధ్యత తీసుకుంటామన్నారు అలాగే నాకు తెలిసిన హైదరాబాద్ కంపెనీస్ కూడా నంద్యాలకు తీసుకుని వచ్చి జాబ్ మేళా నిర్వహిస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు.

# పరాభవనామ ఉగాది !

కాలం ఒక ప్రవాహం! కాలం దైవ స్వరూపం. నిరంతరంగా సాగుతూనే ఉంది. ఈ ప్రకృతి ఎప్పుడు మొదలయ్యిందో తెలియదు కానీ..మానవుడు తనకు ఊహ తెలిసి, జ్ఞానం సముపార్జించాక సూర్యచంద్రుల గతులను బట్టి..కాల నిర్ణయం చేశాడని చెబుతారు. పురాణాల ప్రకారం కాలం అనంతం. కాలానికి తగ్గట్టుగా కర్మలు నెరవేర్చడంతోనే మనిషి 'జ్ఞాన ప్రయాణం' మొదలైంది. అదే ఈ యుగానికి.. 'ఆది' అయింది. కాల మహిమను గుర్తు చేసుకుంటూ తెలుగు వారు చేసుకునే మొదటి పండుగే ఉగాది! చైత్రమాసం...వసంత రుతువు కూడా కాలానికి మార్పుగా గుర్తించాలి. ఉగాది నుంచే బ్రహ్మదేవుడు సృష్టి ఆరంభించాడని, యుగాది కాస్తా ఉగాది అయ్యిందన్న ప్రచారం కూడా ఉంది. కాలాన్ని ఆపడం, దానికి ఎదురెళ్లడం ఎవరి తరమూ కాదు. అయితే, మనిషి తన అవసరాలకు అనుకూలంగా కాలాన్ని విభజించుకున్నాడు. అలా కాలాన్ని పరిశీలించుకుంటూ దానికి తగ్గట్లు నడుచుకుంటూ తన బుద్ధికి పదును పెట్టుకున్నాడు. అలా ఉగాది పండుగను తొలి అడుగుగా గుర్తించాడు. చైత్రశుద్ధ పాడ్యమి సూర్యోదయ సమయంలో బ్రహ్మ ఈ జగత్తును సంపూర్ణంగా సృష్టించాడు. అని సమాధానం చెప్పాడు. ఇది ఇలా ఉంచితే మన దేశంలో పుష్య-మాఘ మాసాలు పంటలు పండి ప్రకృతి రసభరితంగా ఉండేకాలం. ప్రజలు తమ శ్రమ ఫలితాన్ని కట్టెదుట చూస్తూ పొంగి పోతారు.ఇదే మొదట్లో మన సంవత్సరాది. దీనిని సూచించే దినం మకర సంక్రమణం.ఇది మార్గశిర- పుష్య-మాఘమాసాల మధ్యన వచ్చేది విషువత్కాలం. విషువత్కాలమంటే పగలూ రాత్రీ సరిసమానంగా ఉండే కాలం. సమరాంత్రిందివే కాలే విషువత్ అన్నాడు అమరసింహుడు. ఈ విషువత్తులు రెండు.మకర సంక్రాంత్రి అలాంటి విషువత్తు లలో ఒకటి. ఈనాటి నుంచి ప్రకృతిలో క్రొత్త క్రొత్త మార్పులు కలగడం ఆరంభం అవుతుంది.మనకొక సంవత్సరమైతే దేవతలకొక దినం. వారి దినం మేషంతో ప్రారంభమౌతోంది; మానవుడు ఋతువులు తన లెక్కలకు ముందు వెనుకలుగా రావడం చూచి, సూర్యచారాన్ని తక్కిన గ్రహాల చారాన్ని లెక్కలు కట్టసాగాడు.సూర్యుడు విషువత్తులో ప్రవేశించిన నాటినుంచి లెక్కకట్టి రాసులు విభజించాడు. ఈవిధంగా నభో మండలం- 12 భాగాలు అయినది. ఆరాసులతోనే మాస సంకేతం చేసుకున్నాడు. సూర్యుడు ఒక రాశినుంచి మరొకరాశికి ప్రవేశించడానికి దాదాపు 30, 31 దినాలవుతుంది. కాని చంద్రుని వృద్ధిక్షయాలతో ఏర్పడిన నెలకు, తర్వాత సూర్యమానపు నెలకూ క్రమంగా నెలవారా రావడం



మొదలైంది. చంద్రమానానికి 19 సం.లకు ఏడు అదనపు నెలలు చేర్చి రెండు మానాలను సర్దుకోవలసి వచ్చించి.కనుకనే ప్రతి మూడోఏటా చంద్రమాన సం.లో ఒక అధిక మాసం వస్తూవుంటుంది. నిజానికి చంద్రమానమే వేదకాలం నుంచి ఆచరణలో ఉన్నదేమో!! సౌరమానం వ్యవహారంలో ఉన్న ప్రాంతాలలోనూ వైదిక కర్మలకు చంద్రమానాన్ని అనుసరించడమే దీని ప్రాచీనతకు ప్రమాణం. ఉత్తరాయణం వసంత రుతువు శుక్ల పక్షం ప్యాడ్యమి తిథి.. ఉగాది పండుగ ఈ ఏడాది మార్చి 19న వచ్చింది. అనాదిగా వస్తున్న ఈ ఉగాది.. 'యుగాది'. అన్న సంస్కృత పదం నుంచి పుట్టింది. మన వేదాలకు మంత్ర సృష్టి జరిగిన రోజు. సూర్యుడు మేషరాశిలో ప్రవేశించే రోజు. కాలం వసంతంలోకి అడుగు పెట్టిన రోజునే ఉగాది. పండుగగా, కొత్తసంవత్సరాదిగా తెలుగువాళ్లు జరుపుకుంటున్నారు. వివిధ రాష్ట్రాల్లో వివిధ పేర్లతో ఈ ఉగాది జరుపుకోవడం ఆచారంగా వస్తోంది. మన సంప్రదాయంలో ఏ పండుగను చూసినా అది ప్రకృతితో ముడిపడి ఉంటుంది. అందులోనూ ఉగాది అయితే దాన్ని ఏకోణంలో చూసినా ప్రకృతి ఆధారంగానే కనిపిస్తుంది. వసంత రుతువు వచ్చిందని తెలియజేసే పండుగఉగాది. ఉగాది నాటికి చుట్టు పక్కన ఏ చెట్టును చూసినా లేత ఆకులతో పచ్చగా కనువిందు చేస్తుంటుంది. ఆ సంతోషం కోయిల పాటల్లో, నెమలి నాట్యాల్లో కనిపిస్తుంది. ఉగాది పండుగ వెనక ఉన్న కథనాన్ని ఒక్కొక్కరూ ఒక్కో విధంగా చెప్తారు. ఉగాది.. 'ఉగ' అంటే నక్షత్ర గమనం. జన్మ ఆయుష్షు అని అర్థాలు ఉన్నాయి. వీటికి అది ఉగాది అంటే ఈ ప్రపంచంలో పుట్టిన ప్రతి జీవి ఆయుష్షుడు మొదటిరోజునే ఉగాదిగా మారిందంటారు. చైత్ర శుద్ధ పాడ్యమి నాడే కలియుగం మొదలైందని.. త్రేతాయుగంలో ఉగాది రోజే శ్రీరాముడికి పట్టాభిషేకం జరిగిందని మరో కథనం.. ఈ రోజే శ్రీమహావిష్ణువు మత్స్యావతారంలో సోమకాసురుని సంహరించి వేదాలను బ్రహ్మకు అప్పగించాడని, బ్రహ్మదేవుడు సృష్టిని మొదలు పెట్టిన రోజే ఉగాదని అంటారు. మొదటి తెలుగు చక్రవర్తి శాలివాహనుడు. ఉగాది రోజునే సింహాసనాన్ని అధిష్టించాడనేది కూడా ప్రచారంలో ఉంది. ఉగాది రోజు నుంచే తెలుగు సంవత్సరం మొదలవుతుంది. కాబట్టి ఇది తెలుగువారి మొదటి పండుగగా పేరుగాంచింది. అయితే, తెలుగు రాష్ట్రాలతో పాటు



ఇతర రాష్టాల్లో్ కూడా ఉగాదిని గొప్పగా జరుపు కుంటారు.. కర్నాటకలో ఉగాదిమహారాష్ట్రలో గుడిపాడ్వా, తమిళనాడులో 'పుత్తాండు అనే పేరుతో, కేరళలో 'విషు', పంజాబ్‌లో 'వైశాఖీ', బెంగాల్లో పొయ్లా బైశాఖ్ ' అనే పేర్లతో ఉగాది జరుపుకుంటారు. రెండు మూడు రోజుల ముందు నుంచే పండగ పనులు మొదలవుతాయి. ఉగాది రోజు పొద్దున్నే ఇంటిని శుభ్రం చేసుకుంటారు. తైల అభ్యంగన స్నానం చేసి గుమ్మానికి మామిడి తోరణాలు, వేపాకు తోరణాలు కడతారు. కొత్త బట్టలు వేసుకొని కొత్త కుండ కొనడంతో సందడి మొదలవుతుంది. ఒకవైపు పచ్చడి తయారు చేస్తుంటే..మరోవైపు వేడివేడిగా భక్ష్యాలు తయారవుతుంటాయి. ఉగాది పచ్చడి...వంటలు ఇష్టమైన దేవునికి నైవేద్యంగా పెట్టి కొత్త సంవత్సరం అంతా శుభం కలగాలని కోరకుంటారు. తర్వాత ఇంటిల్ల పాది పరగడపున ఉగాది పచ్చడి తిని, తర్వాత.. భక్ష్యాలు తింటారు. కొత్త పసులు, కొత్త వ్యాపారాలు కూడా ఉగాది నాడు మొదలు పెడుతుంటారు కొందరు. ఉగాది రోజు పంచాంగ శ్రవణం చేస్తారు. ఈ పంచాంగ శ్రవణం వినడం పట్ల ఈ సంవత్సరంలో జరగబోయే మంచి చెడులతో పాటు పరిణామాలు తెలుసుకుంటారు. కలియుగంలో నక్షత్ర ఫలితాలతో పాటు రాశిఫలాలు.. ఆదాయ వ్యయాలు, రాజపూజ్య అవమానాలు తెలుసుకుంటారు. ఇది జాగ్రత్తగా నడుచుకోవడానికి ఉపయోగపడుతుంది.

## ఉగాది పచ్చడి వైశిష్ట్యం

### ● కాలంలో మార్పులను తట్టుకునే ఔషధం



**శ్రీశైలం,మార్చి18:** తెలుగువారి కొత్త సంవత్సరం ప్రారంభం కానుంది. తెలుగు పంచాంగం ప్రకారం చైత్రమాసం శుద్ధ పాడ్యమి రోజున ఉగాది పండుగతో కొత్త సంవత్సరం ఆరంభం కానుంది. ఈ ఏడాది ఉగాది పండుగ మార్చి 19న వచ్చింది. ఉగాది పండుగ రోజు అందరూ కచ్చితంగా ఉగాది పచ్చడి తినాలని పండితులు చెబుతుంటారు. అసలు ఆ రోజు ఉగాది పచ్చడి ఎందుకు తినాలి. ఎన్ని రోజులు వసంత గమన శు భవేళ.. పచ్చగా కళకళలాడే ప్రకృతి పరంగా.. రేవతి నక్షత్ర ప్రవేశంతో.. చైత్ర శుద్ధ పాడ్యమి గురువారం రోజున ఉగాది పండుగ .. శ్రీ పరాభవ నామ సంవత్సర కాలగమనం ఆరంభమవుతుంది. ఉగాది పచ్చడిని ఒక్కో చోట ఒక్కో విధంగా తయారు చేస్తుంటారు. అందులో తీపి, పులుపు, ఉప్పు, కారం, చేదు, వగరు అనే ఆరు రుచులను తప్పకుండా ఉండేలా చూస్తారు. ఈ పచ్చడి కోసం చెరకు, అరటి పళ్ళు, మామిడి కాయలు, వేప పువ్వు చింతపండు, జామకాయలు, బెల్లం, జీలకర్ర, మిరపకాయ వంటివి వాడుతుంటారు. ఇన్ని కలిపి చేసిన ఉగాది పచ్చడిని ఒక మహాఔషధమని అంటారు పెద్దలు. ఈ ఉగాది పచ్చడిని ఈ పండుగ నుంచి శ్రీరామనవమి వరకూ లేదాచైత్ర పౌర్ణమి వరకు ప్రతిరోజూఉంటే శరీరంలో రోగ నిరోధక శక్తి పెరుగుతుందని. ఆ సంవత్సరమంతా రోగాలేవీ దరిచేరవనే నమ్మకం కూడా ఉంది. ఆయుర్వేద శాస్త్రం ప్రకారం ఉగాది పచ్చడిని నింబకుసుమ భక్షణం...అశోకకళికా ప్రాశనం అంటారు. రుతువులలో వచ్చే మార్పుల వల్ల వచ్చే రోగాల నుంచి రక్షణగా, ఈ పచ్చడిని ఔషధంగా తీసుకోవడం పూర్వం నుంచే అనవాయితీగా వస్తోంది. పచ్చడిలో ఉండే వేప పువ్వు కడుపులో ఉన్న నులిపురుగులను చంపేస్తుంది. వేపగాలి ఆటలమ్మ అమ్మోరు వంటి అంటురోగాలను దగ్గరకి రానివ్వకుండా కాపాడుతుంది మామిడి యాంటీ వైరల్ లక్షణాలు కలిగి ఉంది. మిరియాలు దగ్గు జలుబు, పైత్యాలను అదుపులో ఉంచుతాయి. బెల్లం రక్తాన్ని శుద్ధి చేస్తుంది. చింతపండు మలబద్దకాన్ని, నీరసాన్ని తగ్గిస్తుంది. ఉప్పు ఎండాకాలంలో వచ్చే హైడ్రేషన్ని తగ్గిస్తుంది. సంవత్సరం అంతా ఎదురయ్యే మంచి చెడులను, కష్ట సుఖాలను సమానంగా తీసుకోవాలనే సందేశాన్ని కూడా ఉగాది పచ్చడి ఇస్తుంది. బెల్లం- తీపి అనేది సంతోషానికి, ఉప్పు- జీవితంలో ఉత్సాహానికి... వేప పువ్వు- చేదు బాధ తాలూకు అనుభవాలకు, చింతపండు- పులుపు నేర్పుగా వ్యవహరించాల్సిన పరిస్థితులకు, పచ్చి మామిడి ముక్కల పులుపు- కొత్త సవాళ్లకు.. కారం సహనం కోల్పోయేట్టు చేసే పరిస్థితులకు సంకేతం అని చెప్తారు.ఉగాది పచ్చడి ఒక మహాఔషధమని పెద్దలు చెబుతుంటారు. ఈ ఉగాది పచ్చడిని శ్రీరామ నవమి వరకూ లేదా చైత్ర పౌర్ణమి వరకు ప్రతిరోజూ తీసుకోవాలి. అలా 9 లేదా15 రోజుల పాటు ఈ ఉగాది పచ్చడి తినడం వల్ల శరీరంలో రోగ నిరోధక శక్తి పెరుగుతుందంటారు. ఉగాది పచ్చడిలో ఉండే వేప పువ్వు కడుపులో ఉన్న నులిపురుగులను చంపేస్తుంది. వేపగాలి ఆటలమ్మ, అమ్మోరు మొదలైన వ్యాధులను దగ్గరకు రానీయదు. మామిడి యాంటీ వైరల్ లక్షణాలు కలిగి ఉన్నది. ఇది కఫము, వాతము, పైత్యాలనే మూడు దోషాలను అదుపులో ఉంచుతుంది. మనకు వచ్చే జబ్బుల్లో చాలా వరకూ వీటివల్లే వస్తాయి.. 'శతాయుర్వజ్ర దేవయ సర్వ సంపత్రాయచ.. సర్వతిష్ట వినాశయ నిబంకదళ బక్షణమ్' అనే శ్లోకం పఠించి ఉగాది ప్రసాదాన్ని స్వీకరించాలి. పంచాంగ శ్రవణం వినాలి. మంచి ఆశయాలతో ముందడుగు వేయాలి. ఆ రోజున (మార్చి 19) పంచాంగాన్ని విన్న పక్షంలో ఏ గ్రహం మనకి అనుకూలంగా లేదో, ఎవరు మనకి సహాయకులో తెలిసి, ఏయే కష్ట నష్టాలో తెలుసుకొని వాటికి సంబంధించిన ప్రత్యామ్నాయ మార్గాలను ఎన్నుకోగలుగుతామని పండితులు చెబుతున్నారు.

## ఆత్మపరిశీలనతో అడుగు వేయాలి

### పరాభవంలో అప్రమత్తంగా ఉండాలి

**విజయవాడ,మార్చి18:** తెలుగువారి నూతన సంవత్సరం పరాభవనామ సంవత్సరం. జ్యోతిష్యశాస్త్రం ప్రకారం పరాభవం అంటే గర్వం.. అహంకారం.. స్వార్థం అని అర్దం. పండితులు తెలిపిన వివరాల ప్రకారం.. పరాభవం అంటే ఏమిటి.. కొత్త సంవత్సరం విశేషాలు.. రహస్యాలు ఏమిటి.. తెలుగు పంచాంగం ప్రకారం.. కొత్త సంవత్సరం.. పరాభవ నామ సంవత్సరం మార్చి 19న ప్రారంభం కానుంది. కొత్త సంవత్సరం గురించి .. ఆధ్యాత్మికంగా పరిశీలించినట్లైతే.. ఇలాంటి వ్యతిరేక లక్షణాలను లక్షణాలను జయించి వినయం వైపు నడిపించే కాలాన్ని సూచిస్తుంది. ప్రతి వ్యక్తి తన లోపాలను గుర్తించి..వాటిని అధిగమించడానికి ప్రయత్నించే సంవత్సరమని పండితులు వివరిస్తున్నారు. పరాభవం అంటే ఏమిటి..పురాణాల ప్రకారం తెలుగు కాలచక్రంలో 60 సంవత్సరాలు ఉంటాయి. ఈ చక్రంలో పరాభవ అనేది 40వ సంవత్సరం. సంస్కృతంలో ..పరాభవ.. అంటే ఓటమి.. అపజయం .. అవమానం అనే అర్థాలు ఉన్నాయి. కాని జ్యోతిష్యనిపుణులు , ఆధ్యాత్మిక పండితుల విశ్లేషణ ప్రకారం .. పరాభవ నామ సంవత్సరానికి లోతైన తాత్పర్యం ఉందని చెబుతున్నారు. కొత్త సంవత్సరం పేరులో ప్రతికూలత ఉన్నా కాని.. మనిషి జీవితంలో మార్పు, ఆత్మపరిశీలన, ఆత్మవికాసాన్ని సూచించేందుకు ఒక సంకేతమని చెబుతున్నారు. అహంకారంపై విజయం :



కొత్త సవంత్సరం.. పరాభవ నామ సంవత్సరం పేరు ఆధారంగా స్వార్థం.. అహంకారం.. గర్వం.. మొదలగు చెడు లక్షణాలను వదలి.. మంచిగా.. అందరి మన్నలు పొందేలా ఈ తెలుగు సంవత్సరం ( పరాభవ) సూచిస్తుందని పండితులు చెబుతున్నారు.ప్రతి వ్యక్తి తనలోని లోపాలను గుర్తించి.. వాటిని అధికమించేందుకు ఈ ఏడాది ప్రయత్నించే దశ అని పండితులు చెబుతున్నారు. తెలుగు సంవత్సరం పరాభవ నామ సంవత్సరం.. ప్రతి మనిషి తన గత అనుభవాలు... తప్పులు... విజయాల గురించి ఆలోచించి... వాటి నుంచి పాఠాలు నేర్చుకునే సమయంగా భావిస్తారు. ఇది వ్యక్తిత్వ వికాసానికి దారితీసే ఒక ఆత్మపరిశీలనా దశను సూచిస్తుంది. ప్రతి వ్యక్తికి కూడా కొంతమంది శత్రువులు ఉంటారు. పలు ఆధ్యాత్మిక గ్రంథాల్లో చెప్పిన విధంగా అరిషడ్వర్గాలు.. కామ, క్రోధ, లోభ, మోహ, మద, మాత్సర్యాలు.. మనిషి ఎదుగుదలను అడ్డుకోవడం.. శత్రువులను పెంచే అంతర్గత శత్రువులు ఉంటారు. పరాభవ నామ సంవత్సరంలో ఇలాంటి ఎనిమీస్‌పై విజయం సాధించి.. ధర్మబద్దంగా జీవితం గడిపేందుకు ఒక సూచన అని పండితులు చెబుతున్నారు. తెలుగు పంచాంగ చక్రం ప్రతి 60 సంవత్సరాలకు ఒకసారి పునరావృతమవుతుంది. తెలుగు కాలచక్రంలోని 60 సంవత్సరాలను పండితులు మూడు భాగాలుగా విభజిస్తారు. ఈ 60 సంవత్సరాలను బ్రహ్మ, విష్ణు, శివ విభాగాలుగా చెప్పబడతాయి. ఈ విభాగాలలో పరాభవ సంవత్సరం విష్ణువుకు కేటాయించిన రెండవ విభాగంలో చివరి సంవత్సరమని పండితులు చెబుతున్నారు. కొత్త సంవత్సరం పేరు వినడానికి ప్రతికూలంగా అనిపించినప్పటికీ.. పరాభవ అనే పదాన్ని క్షుణ్ణంగా పరిశీలిస్తే.. ఓటమి కాదు.. అది మన లోపాలను గుర్తించి.. అలాంటి వాటిని జయించే మార్గాన్ని సూచిస్తుందని అంటున్నారు జ్యోతిష్య పండితులు . ప్రతి మనిషిలో కూడా ఎంతో కొంత అహంకారం ఉంటుంది. దానిని తగ్గించి...ఆత్మపరిశీలన చేసుకొని.... సత్యంగా..ధర్మంగా ఉండి ముందుకు సాగాలని సూచించే ఒక ఆధ్యాత్మిక సందేశాన్ని ఈ సంవత్సరం ప్రతిబింబిస్తుందని పండితులు చెబుతున్నారు.

## ఉగాది రోజు ఆలయదర్శనం శుభం

**వేములవాడ,మార్చి18:** తెలుగు సంవత్సరాది ఉగాది పర్వదినాన్ని మార్చి 19వ తేదీ గురువారం ప్రపంచవ్యాప్తంగా తెలుగు వారంతా భక్తి శ్రద్ధలతో జరుపుకోనున్నారు. ఈ రోజు ఏం చేస్తే.. ఏడాదంతా అదే జరుగుతుందనే ఒక భావన తెలుగు ప్రజలలో బలంగా ఉంది. గతేడాది కొంత కష్టంగా ఉంది. ఈ ఏడాది అయినా బాగుంటుందా అని చాలా మంది అనుకుంటూ ఉంటారు. అలాంటి వారు ఉగాది పర్వదినం వేళ.. ఇలా చేయడం వల్ల ఏడాదంతా శుభ ఫలితాలు పొందవచ్చని పండితులు చెబుతున్నారు. ఇలా చేయడం వల్ల కష్టాలు తొలగి.. ఆనందంగా ఉండొచ్చని అంటున్నారు. కొత్త ఏడాది ఎలా ఉండబోతోంది.. గ్రహాల ప్రభావం ఏ రాశుల మీద ఎలా ఉందనేది పండితుల ద్వారా తెలుసుకోవచ్చు. ఈ పండగ రోజు.. దేవాలయానికి వెళ్లి దర్శనం చేసుకుంటే కుటుంబానికి శుభం కలుగుతుందని పండితులు చెబుతారు.ఆ రోజు పెద్దల ఆశీర్వాదం తీసుకోవాలి. అలా తీసుకోవడం వల్ల ఆయురారోగ్యాలు, విజయాలు కలుగుతాయి. ఉగాది వేళ.. మీకు తోచిన



వాటిని దానం చేస్తే ఎంతో పుణ్యం కలుగుతుంది. అన్నదానం, వస్త్రదానం ఇలా ఏదైనా చేయవచ్చు. ఉగాది రోజు కొత్త పనులు ప్రారంభిస్తే మంచి ఫలితాలు సంప్రాప్తిస్తాయి. చేపట్టిన పనుల్లో అడ్డంకులు ఉండవు. కొత్త ఏడాది మంచి ఆలోచనలతో ప్రారంభించాలి. ఉగాది నుంచి ఈ ఏడాది అంతా బాగా కలిసి రావాలని మనస్సులో సంకల్పం చెప్పుకొని.. కొత్త పనులు ప్రారంభించాలి. ఉగాది రోజు గణపతి ఆలయానికి వెళ్లి గరికను సమర్పిస్తే శుభం కలుగుతుంది. ఎర్రటి పుష్పాలను సమర్పిస్తే.. శుభ ఫలితాలు కలుగుతాయి. వినాయకుడు విఘ్నాలను తొలగిస్తాడు. ఈ రోజు ఓం గం గణపతయే నమ: అంటూ సాధ్యమైనన్ని సార్లు ఈ మంత్రాన్ని స్మరణ చేసుకోవాలి. ఉగాది రోజు ఇలా చేయడం వల్ల ఏడాదంతా ఐశ్వర్యం, ఆనందం, శుభాలు

# 'ఉస్తాద్'కి హైలైట్ గా నిలిచే విలనిజం!

'ఉస్తాద్ భగత్ సింగ్' .. మరికొన్ని గంటల్లో ప్రేక్షకుల ముందుకు రావడానికి సిద్ధమవుతోంది. హరీశ్ శంకర్ దర్శకత్వం వహించిన ఈ సినిమాపై ఒక రేంజ్ లో అంచనాలు ఉన్నాయి. అడ్వాన్స్ బుకింగ్స్ దగ్గర నుంచి ప్రతి విషయంలోను ఈ సినిమా కొత్త రికార్డులను సృష్టించడం ఖాయమనే అభిప్రాయంతో అభిమానులు ఉన్నారు. శ్రీలీల - రాశీ ఖన్నా కథానాయికలుగా నటించిన ఈ సినిమాలో, ప్రతినాయకుడిగా పార్తీబన్ కనిపించనున్నాడు. కోలీవుడ్ సీనియర్ స్టార్ హీరోలు, కొంతకాలంగా తెలుగులో విలన్ రోల్స్ చేస్తూ వెళుతున్నారు. పవర్ఫుల్ విలన్ గా తెలుగు తెరపై కనిపించడానికి వాళ్లు ఎంతమాత్రం వెనకాడటం లేదు. ఆ జాబితాలో అర్జున్ .. అరవింద్ స్వామి .. విజయ్ సేతుపతి వంటి స్టార్స్ కనిపిస్తున్నారు. తాజాగా ఆ వరుసలోకి పార్తీబన్ చేరిపోయాడు. తమిళంలో సీనియర్ హీరోగా .. దర్శక నిర్మాతగా పార్తీబన్ కి మంచి ఇమేజ్ ఉన్న సంగతి తెలిసిందే. ఈ జనరేషన్ తెలుగు ఆడియన్స్ కి పార్తీబన్ అంతగా తెలియదు. ఎందుకంటే నేరుగా ఆయన తెలుగులో చేసిన సినిమాలు చాలా తక్కువ. తమిళ సినిమాల అనువాదాలు ద్వారానే ఆయన ఇక్కడి ఆడియన్స్ కి తెలుసు. అలాంటి పార్తీబన్ ఈ సినిమాలో పవర్ఫుల్ విలన్ పాత్రలో కనిపించనున్నాడు. ఆయన పాత్రను హరీశ్ శంకర్ చాలా డిఫరెంట్ గా డిజైన్ చేశాడట. ఈ పాత్ర ఈ సినిమా హైలైట్స్ లో ఒకటిగా నిలుస్తుందని అంటున్నారు. విలక్షణమైన విలనిజంతో పార్తీబన్ ఏ రేంజ్ లో మెప్పిస్తాడో చూడాలి మరి.



# హీరోల ఆలోచనా విధానంపై తాప్సీ విమర్శలు



బాలీవుడ్ 'ఫైర్ బ్రాండ్' తాప్సీ పన్ను తాజాగా ఒక ఇంటర్వ్యూలో చేసిన వ్యాఖ్యలు సినీ పరిశ్రమలో మరోసారి ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. ముఖ్యంగా అగ్ర హీరోల అభద్రతా భావం గురించి ఆమె చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారాయి.తాప్సీ తన తాజా ఇంటర్వ్యూలో హీరోల ఆలోచనా విధానాన్ని ఎండగట్టింది. కథానాయికలకు ప్రాధాన్యత ఉన్న సినిమాల్లో నటించడానికి చాలా మంది స్టార్ హీరోలు సిద్ధంగా లేరని ఆమె విమర్శించింది. ఈ సందర్భంగా తనకు ఎదురైన ఒక చేదు అనుభవాన్ని తాప్సీ పంచుకుంది."ఒక సినిమాలో నేను డబుల్ రోల్ చేస్తున్నప్పుడు, సదరు హీరో ఆ ప్రాజెక్ట్‌ను రిజెక్ట్ చేశాడు. దానికి ఆయన చెప్పిన కారణం ఏంటంటే.. సినిమాలో హీరోయిన్ పాత్రకు ఎక్కువ నిడివి, ప్రాధాన్యత ఉంటే చివరకు ప్రేక్షకుల సానుభూతి, ప్రశంసలు ఆమెకే దక్కుతాయని ఆయన భయపడ్డాడు. అంతకుముందే ఆ హీరోతో తాను కలిసి పనిచేసినప్పటికీ... కేవలం తన పాత్రకు ప్రాధాన్యత ఎక్కువగా ఉందనే అభద్రతా భావంతో ఆయన వెనక్కి తగ్గడం నన్ను ఆశ్చర్యపరిచింది" అని తాప్సీ వెల్లడించింది.కేవలం సీనియర్ హీరోలే కాదు, ఇండస్ట్రీలోకి కొత్తగా వస్తున్న యువ హీరోలు కూడా హీరో పాత్ర నిడివి తక్కువగా ఉంటే అటువంటి సినిమాలకు దూరంగా ఉంటున్నారని ఆమె విమర్శించింది. హీరోయిన్ డామినేట్ చేస్తుందనే భయంతో మంచి కథలను వదులుకోవడం వల్ల చిత్ర పరిశ్రమలో సమానత్వం అనేది ప్రశ్నార్థకంగా మారుతోందని ఆమె అభిప్రాయపడింది. ప్రస్తుతం తాప్సీ వ్యాఖ్యలపై నెటిజన్లు భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు.

## రాజకీయాల్లోకి రావడంపై క్లారిటీ ఇచ్చిన నారా రోహిత్

టాలీవుడ్ నటుడు నారా రోహిత్ తన రాజకీయ రంగప్రవేశంపై చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు అటు సినీ, ఇటు రాజకీయ వర్గాల్లో ఆసక్తికర చర్చకు దారితీశాయి. తిరుమల శ్రీవారిని దర్శించుకున్న అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ తన భవిష్యత్ ప్రణాళికలపై స్పష్టతనిచ్చారు.ముఖ్యమంత్రి చంద్రబాబు సోదరుడి కుమారుడిగా, లోకేశ్ కు సోదరుడిగా రాజకీయ నేపథ్యం ఉన్నప్పటికీ... రోహిత్ ఇప్పటి వరకు సినిమాలకే పరిమితమయ్యారు. తాజాగా ఆయన మాట్లాడుతూ, "కచ్చితంగా రాజకీయాల్లోకి వస్తాను. కానీ దానికి ఇంకా సమయం ఉంది. సరైన సమయంలో నా రాజకీయ ప్రయాణాన్ని ప్రారంభిస్తాను" అని తెలిపారు. ప్రస్తుతం తన పూర్తి దృష్టి సినిమాలపైనే ఉందని, వైవిధ్యమైన కథలతో ప్రేక్షకులను అలరించడమే తన మొదటి ప్రాధాన్యత అని వెల్లడించారు.



# ఆల్-టైమ్ రికార్డులపై కన్నేసిన 'ధురంధర్ 2'

రణ్‌వీర్ సింగ్ హీరోగా, ఆదిత్య ధర్ దర్శకత్వంలో రాబోతున్న 'ధురంధర్ 2' చిత్రం విడుదలకు ముందే బాక్సాఫీస్ వద్ద సరికొత్త సంచలనాలు సృష్టిస్తోంది. ఈ సినిమాపై ప్రేక్షకుల్లో కనిపిస్తున్న అసాధారణమైన క్రేజ్, అడ్వాన్స్ బుకింగ్స్ రూపంలో రికార్డులు సృష్టిస్తోంది. ఈ ప్రభంజనం ఎంతలా ఉందంటే, ముంబైలోని ఐకానిక్ థియేటర్ మరాఠా మందిర్‌లో దశాబ్దాలుగా ప్రదర్శితమవుతున్న షారుఖ్ ఖాన్ 'దిల్‌వాలే దుల్హనియా లేజాయేంగే' (డీడీఎల్‌జే) షో సమయాన్ని కూడా మార్చాల్సి వచ్చింది.'ధురంధర్ 2' నిడివి దాదాపు 3 గంటల 55 నిమిషాలు ఉండటంతో థియేటర్లు షోలను సర్దుబాటు చేయడంలో తీవ్రంగా శ్రమిస్తున్నాయి. ఇందులో భాగంగా ఇవాళ్టి నుంచి మరాఠా మందిర్‌లో డీడీఎల్‌జే ప్రదర్శనను ఉదయం 10 గంటలకు మార్చారు. గత మూడు దశాబ్దాలుగా ప్రతిరోజూ ఉదయం 11:30 గంటలకు ప్రదర్శించబడుతూ వస్తోంది. దశాబ్దాల చరిత్రలో డీడీఎల్‌జే షో సమయం ఇలా మారడం ఇదే తొలిసారి. ఈ థియేటర్‌లో 'ధురంధర్ 2' ను మధ్యాహ్నం 1:15, సాయంత్రం 5:30, రాత్రి 9:45 గంటలకు ప్రదర్శించనున్నారు. దేశవ్యాప్తంగా పలు థియేటర్లు అర్ధరాత్రి, తెల్లవారుజామున కూడా ప్రత్యేక షోలను ప్లాన్ చేస్తున్నాయి. గతంలో 'పుష్ప 2', 'యానిమల్' వంటి భారీ చిత్రాలకు ఇలాంటి మార్పులు జరిగినప్పటికీ, ఒక హిందీ సినిమాకు అడ్వాన్స్ బుకింగ్స్ దశలోనే ఈ స్థాయిలో ఏర్పాట్లు జరగడం ఇదే మొదటిసారి.ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద ఆల్-టైమ్ రికార్డులపై కన్నేసింది. అడ్వాన్స్ బుకింగ్స్ సరళిని గమనిస్తే, తొలిరోజు వసూళ్లలో షారుఖ్ ఖాన్ 'జవాన్' రికార్డును 'ధూరందర్ 2' అధిగమించేలా కనిపిస్తోంది. 'జవాన్' తొలిరోజు హిందీలో రూ. 65.50 కోట్లు, దేశవ్యాప్తంగా రూ. 75 కోట్లు వసూలు చేసింది. ఇప్పటికే 'ధురంధర్ 2' అడ్వాన్స్ బుకింగ్స్ ద్వారా రూ. 30.31 కోట్లు రాబట్టింది. 'జవాన్' రికార్డును అందుకోవాలంటే మరో రూ. 35 కోట్ల వరకు అవసరం.అయితే, హిందీ చిత్ర పరిశ్రమలో ఆల్-టైమ్ హైయెస్ట్ ఓపెనర్ రికార్డు ప్రస్తుతం అల్లు అర్జున్ 'పుష్ప 2' పేరిట ఉంది. ఈ చిత్రం తొలిరోజు హిందీలో రూ. 72 కోట్లు, పాన్-ఇండియా స్థాయిలో రూ. 164.25 కోట్లు వసూలు చేసింది. ఇప్పుడు 'ధురంధర్ 2' ఈ భారీ రికార్డును సవాలు చేస్తుందో లేదోనని సినీ వర్గాల్లో ఆసక్తికర చర్చ జరుగుతోంది. మొత్తానికి విడుదలకు ముందే 'ధురంధర్ 2' బాక్సాఫీస్ వద్ద పెను తుపానుకు సంకేతాలు పంపుతోంది.







# 'పెద్ది' సెట్స్‌లో క్రికెటర్ తిలక్ వర్మ..

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ హీరోగా, సంచలన దర్శకుడు బుచ్చిబాబు సానా దర్శకత్వంలో ప్రతిష్ఠాత్మకంగా తెరకెక్కుతున్న చిత్రం 'పెద్ది'. గ్రామీణ యాక్షన్ డ్రామాగా రూపొందుతున్న ఈ సినిమా సెట్స్‌లో తాజాగా టీమిండియా యువ క్రికెటర్ తిలక్ వర్మ సందడి చేశాడు. ఈ అనూహ్య పరిణామం చిత్ర యూనిట్‌లో కొత్త ఉత్సాహాన్ని నింపింది.ఈ విషయాన్ని దర్శకుడు బుచ్చిబాబు సానా స్వయంగా తన సోషల్ మీడియా ఖాతా ద్వారా వెల్లడించారు. రామ్ చరణ్, తిలక్ వర్మ కలుసుకున్న వీడియోను పంచుకుంటూ... "టీ20 ప్రపంచకప్ ఛాంపియన్ తిలక్ వర్మ 'పెద్ది' సెట్స్‌ను సందర్శించారు. సినిమాలోని కొన్ని క్రీడా నేపథ్య సన్నివేశాలను చూసి ఆయన చాలా ఇంప్రెస్ అయ్యారు" అని పేర్కొన్నారు. ఈ పోస్ట్‌తో పాటు సినిమాను ఏప్రిల్ 30న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నట్లు మరోసారి ధ్రువీకరించారు.సెట్స్‌లో జరిగిన ఈ భేటీలో తిలక్ వర్మ సినిమాలోని కొన్ని కీలక స్పోర్ట్స్ సీక్వెన్స్ ఫుటేజ్‌ను వీక్షించినట్లు సమాచారం. కేవలం యాక్షన్ మాత్రమే కాకుండా ఆ సన్నివేశాల్లోని భావోద్వేగాలను చూసి ఆయన చాలా బాగున్నాయని ప్రశంసించినట్లు చిత్రవర్గాలు తెలిపాయి. తిలక్ వర్మ లాంటి ఒక ప్రొఫెషనల్ క్రీడాకారుడి నుంచి వచ్చిన ఈ ప్రశంస, తాము తీస్తున్న సన్నివేశాలు ఎంతో వాస్తవికంగా, ఉద్వేగభరితంగా ఉన్నాయనే నమ్మకాన్ని చిత్ర బృందంలో మరింత పెంచిందని తెలుస్తోంది.




ఈ సందర్భంగా రామ్ చరణ్, తిలక్ వర్మను ప్రత్యేకంగా అభినందించి, తన ఆటోగ్రాఫ్‌తో కూడిన 'పెద్ది' సినిమా బ్యాట్‌ను బహుమతిగా అందించారు. అనంతరం తిలక్ వర్మ చిత్ర యూనిట్‌ను ఉద్దేశించి తెలుగులో మాట్లాడటం అందరినీ ఆకట్టుకుంది. ప్రస్తుతం ఈ సినిమా చివరి షెడ్యూల్ చిత్రీకరణతో పాటు పోస్ట్ ప్రొడక్షన్ పనులు కూడా శరవేగంగా జరుగుతున్నాయి. ఈ చిత్రంలో రామ్ చరణ్ సరసన జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తుండగా, కన్నడ సూపర్ స్టార్ శివ రాజ్‌కుమార్, జగపతి బాబు, దివ్యేందు, బోమన్ ఇరానీ వంటి ప్రముఖ నటులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఆర్. రత్నవేలు సినిమాటోగ్రఫీ, నవీన్ నూలి ఎడిటింగ్, అవినాశ్ కొల్లా ప్రొడక్షన్ డిజైన్ వంటి స్పెట్జెన్ సాంకేతిక నిపుణుల పనితనం సినిమా స్థాయిని పెంచుతోంది.

# 'ఉస్తాద్' ఉప్పెనలా పాత రికార్డులు తుడిచేస్తాడంటున్న ఫ్యాన్స్!

పవన్ కల్యాణ్ ఫ్యాన్స్ అంతా ఇప్పుడు 'ఉస్తాద్ భగత్ సింగ్' సినిమా కోసం వేయికళ్లతో వెయిట్ చేస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ వారు భారీ బడ్జెట్ తో నిర్మించిన ఈ సినిమా, టైటిల్ దగ్గర నుంచే అంచనాలను పెంచడం మొదలుపెట్టింది. ఇక పోస్టర్స్ దగ్గర నుంచే అందరిలోను ఆసక్తిని పెంచుతూ వెళ్లింది. పవన్ కల్యాణ్ కి ఉన్న మాస్ ఇమేజ్ కీ .. ఆయన బాడీ లాంగ్వేజ్ కి సరిగ్గా సరిపోయే కంటెంట్ అనేది అభిమానులకు అర్థమైపోయింది. ఈ సినిమాకి దర్శకుడు హరీశ్ శంకర్ కావడం ఇక్కడ మరో విశేషం. హరీశ్ శంకర్ కి మాస్ ఆడియన్స్ పల్స్ తెలుసు. పవన్ సినిమా నుంచి ఫ్యాన్స్ ఏం కోరుకుంటున్నారనేది ఆయనకి తెలుసునని అనడానికి 'గబ్బర్ సింగ్' సినిమాను ఒక ఉదాహరణగా తీసుకోవచ్చు. దేవిశ్రీ బాణీలు .. తమన్ నేపథ్య సంగీతం ఈ సినిమాకి ప్రధానమైన ఆకర్షణగా నిలిచే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ సినిమా అడ్వాన్స్ బుకింగ్స్ జోరు చూస్తేనే, ఏ స్థాయిలో ఆడియన్స్ ఉత్సాహాన్ని చూపిస్తున్నారనేది అర్థమైపోతుంది. పవన్ కల్యాణ్ జోడీగా శ్రీలీల తొలిసారిగా చేసిన సినిమా ఇది. నటన పరంగా .. డాన్స్ పరంగా శ్రీలీలకి వంక బెట్టడానికి లేదు. అయితే ఆమెకి సరైన హిట్ లేక చాలా కాలమే అవుతోంది. ఈ నేపథ్యంలో ఈ సినిమాపై ఆమె గట్టిగానే ఆశలు పెట్టుకుంది. ఇక రాశీ ఖన్నా కెరియర్ గ్రాఫ్ చాలా స్లో అయిన తరువాత ఆమెకి దక్కిన గొప్ప అవకాశం ఇది. హరీశ్ శంకర్ కి కూడా ఈ సినిమా హిట్ చాలా కీలకం కానుంది. 'ఉస్తాద్' ఉ ప్పెనలా పాత రికార్డులు తుడిచేయడం ఖాయమనే అభిమానుల అంచనాలను ఈ సినిమా నిజం చేస్తుందేమో చూడాలి.

